ఆంధ్ర సచిత్ర వార పత్రిక
చందా వివరాలు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా
వి డి వ త్రి క —	రు. 0—55 పైసలు	
సంవత్సరమునకు —	రు. 28—60	31—20
ఆరు మాసములకు—	రు. 14—30	15—60
మూడు మాసములకు—	రు. 7—15	7—80

దయఉం ***
304397 [illegible]
విజయవాడ
మంగళవారం
4—6—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 63
పుటలు : 4
వెల : 18 పైసలు

సంపూర్ణ ఆరోగ్యం పొందండి
[illegible]
సంప్రదింపు వేళలు: ఉ. 10 నుండి సా. 0.30 వరకు
(అదివారాలు మాత్రం ఆరోగ్యశ్రీ పథకానికు)

రాష్ట్ర సచివాలయ సిబ్బందిచే నిరవధికంగా విధుల బహిష్కరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3: న్యాయశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. వి. సుబ్బారావును ప్రభుత్వం సస్పెండుచేసేటంతటి వరకు సచివాలయంలో తమ విధులను బహిష్కరించాలని సచివాలయం సిబ్బంది యావన్మంది నేటి సాయంత్రం ఏకగ్రీవంగా నిర్ణయించారు.

అదృశ్యమైన పైలును గురించి పోలీసులకు ఇచ్చిన లిఖితపూర్వకమైన ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొనకపోయినప్పటికీ, నోటి మాటగా మాత్రం పోలీసులకు శ్రీ వెంకటేశ్వర్లు నేరస్తుడని న్యాయశాఖ కార్యదర్శి స్పష్టంగా చెప్పడం వలనే శ్రీ వెంకటేశ్వర్లును పట్టుకుని వెళ్ళడానికి పోలీసులు పాపాసింధారని ఉద్యోగుల ప్రతినిధి ఒకరు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు. అయితే పోలీసులు అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా తన తరువాత ఒక్క శ్రీ వెంకటేశ్వర్లుకు మాత్రమే షేషిహోదాలో పైలును ముట్టుకునే అవకాశం ఉన్నదని మాత్రమే తాను చెప్పానుగాని, అతడే దొంగిలించినట్టుగా స్పష్టంగా తాను ఫిర్యాదు చేయడమనేది ఏది జరుగలేదని న్యాయశాఖ కార్యదర్శి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ లోగా, అనేక ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు న్యాయశాఖ కార్యదర్శి, పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తూ ఈ సంఘటనపట్ల తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వో.ల సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు (ఎన్. ఎల్. ఏ.) పోలీసుల అమానుష చర్యలపట్ల తమ దిగ్భ్రాంతిని వెలిబుచ్చుతూ, న్యాయశాఖ కార్యదర్శి శాఖాపరంగా నిబంధనల ప్రకారం జరుగవలసిన ప్రాథమిక విచారణను జరుపకుండా, నేరస్తుడుగా చూపబడిన శ్రీ వెంకటేశ్వర్లు జవాబు చెప్పకోనడానికి అవకాశం ఇవ్వకుండా ప్రజాస్వామికమైన పద్ధతితో అతనిని పోలీసులకు అప్పగించడం అత్యంతగర్హనీయమని అన్నారు. శ్రీ వెంకటేశ్వర్లుపై అనాగరికమైన పద్ధతిలో ప్రవర్తించిన పోలీసు అధికారిని, న్యాయశాఖ కార్యదర్శిని ప్రభుత్వం తక్షణమే సస్పెండుచేసి, న్యాయ విచారణ జరిపించడం చాలా న్యాయమైన, హేతుబద్ధమైన కోరిక అని శ్రీ శ్రీరాములు చెప్పారు.

తెలంగాణా ఉద్యోగుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఆర్. బి. మువులి శ్రీ వెంకటేశ్వర్లును దానవ ప్రవృత్తితో హింసించిన పోలీసు అధికారిని వెంటనే ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా శిక్షించితీరవలసి, ఆనాటికానాడు సామాన్య ప్రజలపై పోలీసులు కొనసాగిస్తూన్న దవర్జన్యానికి అంతంవుండదని ఒక ప్రకటనలో చెప్పారు. ఒక ఎన్. జి. వో.ల నాయకుడు, ఒక ప్రతిపక్ష పార్టీ నాయకుడు, ఇంకొక ప్రముఖ న్యాయవాదితో ఒక త్రిసభ్య సంఘం ద్వారా ఈ ఈ వ్యవహారాన్ని గురించి వెంటనే విచారణ జరపాలని శ్రీ మువులి కోరారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వో.ల సంఘం కార్యదర్శి శ్రీ యు. వి. ఎస్. శాస్త్రి ఒక ప్రకటనలో సచివాలయం సిబ్బంది న్యాయశాఖ కార్యదర్శి, పోలీసు అధికారిపై తక్షణం సస్పెంక్షన్ చర్య తీసుకునేంతవరకు కార్యాలయాలు బహిష్కరించాలన్న నిర్ణయాన్ని బలపరుస్తూ న్యాయవిచారణను కూడా వెంటనే జరుపాలన్నారు.

సచివాలయంలోని న్యాయశాఖ ఉద్యోగి శ్రీ జె. వెంకటేశ్వర్లును పోలీసులు అమానుషంగా హింసించారనే ఆరోపణపై సచివాలయంలో నేడు గెజెటెడ్ అధికారులతోసహా మొత్తం 4200 మంది ఉద్యోగులు తమ తమ కార్యాలయాల నుంచి బయటికి వచ్చివేశారు. కొన్ని శాఖాధిపతుల కార్యాలయాలలో కూడా ఉద్యోగులు సమ్మె చేశారు.

న్యాయశాఖ కార్యదర్శివద్ద స్టెనోగ్రాఫర్‌గా ఉన్న ఈ ఉద్యోగి శ్రీ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్ జోక్యంపై ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

పోలీసులు శ్రీ వెంకటేశ్వర్లును నగర పోలీసు కంట్రోల్‌రూమ్‌లో నిర్బంధించి కొట్టిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది.

న్యాయ శాఖలో ఇద్దరు ముగ్గురు ఉన్నతాధికారుల ప్రమేయానికు సంబంధించిన రహస్యమైన ఫైళ్లు రెండు ఈ శాఖ కార్య

(మిగతా 7 వ కాలంలో)

న్యాయమూర్తి శ్రీ వోబులరెడ్డి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ నుంచి పదవీ ప్రమాణస్వీకరణ చేస్తున్న దృశ్యం.

పోలీస్ స్టేషన్‌లో వివాహం

కొట్టాయం, జూన్ 3: చాగన్‌బెర్రిలో 25 సం. యువకునికి, 18 సం. యువతికి వివాహానికి పోలీసు స్టేషన్ వివాహ స్థలంగా సమకూరింది. పిల్ల తండ్రి తన కుమార్తె కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదుచేయగా ఈ యువతి— యువకులను పోలీసులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. తాము వివాహం చేసుకొనదలుస్తున్నట్లు వారు పోలీసులకు చెప్పారు. ఆ మీదట వారి వివాహానికి పోలీసు స్టేషన్‌లో నిరాడంబరంగా ఏర్పాటు జరిగింది. పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు, స్థానిక హెడ్‌మాస్టర్, ఒక రాజకీయ నాయకుడు వీరి వివాహానికి హాజరయ్యారు. ఆ తర్వాత ఈ నవదంపతులు సబ్—మేజిస్ట్రేటు ఆఫీసుకు వెళ్లి తమ వివాహాన్ని రిజిస్టరు చేయించుకున్నారు.

సహకార సంస్థలలో 14 శాతం ఉద్యోగాలు షెడ్యూల్డ్ కులాలకు కేటాయింపు: మంత్రి బత్తిన ప్రకటన

(స్వకీయ విలేఖరి)

విజయనగరం, జూన్ 3: సహకార సంస్థలలోని ఉద్యోగాలలో 14 శాతం మేరకు షెడ్యూల్డ్ తెగల షెడ్యూల్డ్ కులాల వారికి కేటాయించాలని ఈ సంస్థలకు ఉత్తర్వును జారీచేసినట్లు సహకార శాఖామంత్రి శ్రీ బత్తినసుబ్బారావు వెల్లడించారు.

విజయనగరం పట్టణ సహకార బ్యాంకు వజ్రోత్సవాలకు మంత్రి శ్రీ సుబ్బారావు నిన్న ప్రారంభోత్సవం చేస్తూ, ఈ ఉత్తర్వును బచ్చితంగా అమలు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు.

రాష్ట్రంలోని సహకార సంస్థలు సాధించిన ఫలితాలను వివరిస్తూ, సహకారోద్యమంలో లోటుపాట్లు ఉన్నాయని కొన్నివర్గాలలో అసంతృప్తి ఉన్నప్పటికీ ఈ ఉద్యమం పూర్తిగా ప్రజల ఉద్యమం కావడం వల్లనే ఇది, పేదవారికి బలహీన వర్గాలకు తగు విధంగా తోడ్పడగలుగుతున్నదని చెప్పారు. ఈ జిల్లాలో బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి సంబంధించిన పథకాలపై ఇంత వరకు సుమారు రు. 10 లక్షలు ఖర్చు చేశినట్లు వెల్లడించారు.

సహకార సంస్థలలో అవినీతి ప్రస్తావించి ఇలాంటి వారు ఎంత గొప్పవారయినా, పలుకుబడిగల వారయినా వారిపై గట్టి చర్య తీసుకోబడగలదని హెచ్చరించారు. సహకార సంస్థలలో పరుసగా రెండు దఫాలు డైరెక్టర్లుగా ఉన్నవారు తిరిగి ఆ పదవికి ఎన్నిక కారాదన్న నిబంధనను అవసరమైతే రద్దు చేయాలన్న సూచనను మంత్రి ఆమోదిస్తూ ఇందుకు అవసరమయ్యే పక్షంలో శాసనాన్ని సవరించగలమన్నారు. దళారులను తొలగించేందుకు కోర్కెకులు కాంట్రాక్టు సహకార సంఘాలను నెలకొల్పుకోవాలని శ్రీ సుబ్బారావు సలహా ఇచ్చారు.

రు 20 వేలకు పైబడిన పనులు: మంత్రి శ్రీ భాట్టం సూచన

సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి సభకు అధ్యక్షత వహిస్తూ, బలహీన వర్గాలకు ఉద్యోగాలలో 30 శాతం వరకు కేటాయించే విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రు 20 వేలు, అంతకు పైబడిన పనులను నేరుగా కార్మికులకు అప్పగించాలనీ, ఈ విధంగా దళారులను తొలగించవచ్చుననీ ఆయన సూచించారు.

సహకార సంఘాలు రిజిస్ట్రార్ శ్రీ టి. లక్ష్మీరెడ్డి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తూ, రాష్ట్రంలోని ఉత్తమ బ్యాంకులలో విజయనగరం బ్యాంకు ఒకటి అన్నారు. బ్యాంకు కార్యదర్శి శ్రీ డి. గోపాలం, కార్యదర్శి శ్రీ వి. జె. విజయకుమార్ కృషిని శ్లాఘించారు.

అంతకు ముందు శ్రీయుతులు ఎ.అప్పన్న దొర, పి. ఎల్. ఎన్. రాజు, పి. రంగనాయకులు, నాయుడు, వి. అప్పలస్వామి, పి. గోపాలం, వి. జె. విజయకుమార్ మాట్లాడారు.

తొలుత మంత్రులు ఇద్దరికీ పట్టణం శివారులో ఘనంగా స్వాగతం ఇచ్చి, వూరేగింపుగా తీసుకు వచ్చారు.

కారు ప్రమాదంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సాహే మృతి

(3వ కాలం తరువాయి)

దర్శి శ్రీ ఎస్. వి. సుబ్బారావు కార్యాలయం నుంచి మాయమైన సందర్భంగా పోలీసులు శ్రీ వెంకటేశ్వర్లును "ప్రశ్నించడం" కోసమని కంట్రోల్ రూంకు శనివారం సాయంత్రం తీసుకుని వెళ్లారట. సచివాలయంలో తన కార్యాలయంనుంచి సాయంత్రం 5 గంటలకు బయటికి వచ్చేస్తుండగా పోలీసులు ఆతనిని పట్టుకుని వెళ్లారట. తనను రాత్రి 11 గంటలకు వదిలిపెట్టేసినట్లు, అప్పటివరకు ఆంటే ఆరు గంటల సేపు తనను దారుణమైన పద్ధతులు ప్రయోగించి హింసించారని, శ్రీ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శికి నేటి ఉదయం తెలియజేశారు.

నేటి ఉదయం పదిన్నర గంటలకు శ్రీ భగవాన్‌దాస్, ప్రధాన కార్యదర్శి సచివాలయానికి వచ్చేసరికి యావన్మంది సచివాలయ సిబ్బంది నినాదాలు చేస్తూ ఆయనను చుట్టుముట్టారు. వెంటనే తన కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఏర్పాటు చేసిన సమావేశములో న్యాయశాఖ కార్యదర్శి శ్రీ సుబ్బారావు పోయిన పైలును శ్రీ వెంకటేశ్వర్లు దొంగిలించినట్లు అనుమానాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసినందువలనే ఈ దారుణ సంఘటన జరిగిందని, శాఖా పరంగా నిబంధనల ప్రకారం జరుపవలసిన విచారణ అధికారాన్ని మించి ఆయన వ్యవహరించారని ఉద్యోగుల నాయకులు ఫిర్యాదు చేశారు. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ అబ్దుల్‌సలాంఖాన్, నగర పోలీసు కమిషనర్ శ్రీ పి. వి. జి. కృష్ణమాచార్యులు, డిప్యూటీకమిషనర్ శ్రీ ఎస్. ఎన్. దర్శి శ్రీ ఎస్. వి. సుబ్బారావు కార్యాలయం నుంచి మాయమైన సందర్భంగా పోలీసులు శ్రీ వెంకటేశ్వర్లును "ప్రశ్నించడం" కోసమని కంట్రోల్ రూంకు శనివారం సాయంత్రం తీసుకుని వెళ్లారట. సచివాలయంలో తన కార్యాలయంనుంచి సాయంత్రం 5 గంటలకు బయటికి వచ్చేస్తుండగా పోలీసులు ఆతనిని పట్టుకుని వెళ్లారట. తనను రాత్రి 11 గంటలకు వదిలిపెట్టేసినట్లు, అప్పటివరకు ఆంటే ఆరు గంటల సేపు తనను దారుణమైన పద్ధతులు ప్రయోగించి హింసించారని, శ్రీ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శికి నేటి ఉదయం తెలియజేశారు.

నేటి ఉదయం పదిన్నర గంటలకు శ్రీ భగవాన్‌దాస్, ప్రధాన కార్యదర్శి సచివాలయానికి వచ్చేసరికి యావన్మంది సచివాలయ సిబ్బంది నినాదాలు చేస్తూ ఆయనను చుట్టుముట్టారు. వెంటనే తన కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి ఏర్పాటు చేసిన సమావేశములో న్యాయశాఖ కార్యదర్శి శ్రీ సుబ్బారావు పోయిన పైలును శ్రీ వెంకటేశ్వర్లు దొంగిలించినట్లు అనుమానాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసినందువలనే ఈ దారుణ సంఘటన జరిగిందని, శాఖా పరంగా నిబంధనల ప్రకారం జరుపవలసిన విచారణ అధికారాన్ని మించి ఆయన వ్యవహరించారని ఉద్యోగుల నాయకులు ఫిర్యాదు చేశారు. పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ అబ్దుల్‌సలాంఖాన్, నగర పోలీసు కమిషనర్ శ్రీ పి. వి. జి. కృష్ణమాచార్యులు, డిప్యూటీకమిషనర్ శ్రీ ఎస్. ఎన్.

హజారీబాగ్, జూన్ 3: ఇక్కడకు ఆరు కిలోమీటర్ల దూరంలో గల సిందూర్ అనే గ్రామం వద్ద నేటి ఉదయం జరిగిన కారు ప్రమాదంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి, సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. బి. సాహే మరణించారు. శ్రీ సాహే తన కుటుంబ సభ్యులతో కలిసి పాట్నా నుంచి హజారీబాగ్‌కు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. శ్రీ సాహే భార్య, కోడలు, ఇద్దరు మనుమలు, కారు డ్రయివరు కూడా తీవ్రంగా గాయపడ్డారు.

మూర్తి, హోంశాఖ కార్యదర్శి శ్రీ పి. వి. రత్నం, సంయుక్తకార్యదర్శి శ్రీకె.వి.వి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం జరుగుతున్నంత సేపు వేలాది ఉద్యోగులు బయట చేరి సచివాలయం భవనాలు దద్దరిల్లేటట్లు న్యాయశాఖ కార్యదర్శికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వచ్చారు.

న్యాయశాఖ కార్యదర్శిని, శ్రీ వెంకటేశ్వర్లును హింసించిన పోలీసు అధికారిని వెంటనే సస్పెండు చేయాలని, మొత్తం వ్యవహారాన్ని గూర్చి న్యాయవిచారణ జరిపించాలని, ఉద్యోగులు గట్టిగా పట్టుబట్టారు.

ప్రధాన కార్యదర్శి ఆదేశంపై ఐ. జి. పి. శ్రీ భాన్ ఈవ్యవహారాన్ని గూర్చి దర్యాప్తుకై డి. ఎస్. పి. శ్రీ మూర్తిని నియమించారు.

శ్రీ వెంకటేశ్వర్లుకు తగిలిన దెబ్బలను గూర్చి వైద్య నివేదిక కొరకు కూడా ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ఈ రెండు నివేదికలు వచ్చేవరకు తాము ఎవ్వరి పైన తర్వ తీసుకోవడానికి ఆతక్కుడనని, అదీ కాక ముఖ్యమంత్రి నగరంలో లేకుండా న్యాయశాఖ కార్యదర్శి వంటి ఒక ఉన్నతాధికారిని తాను సస్పెండ్ చేయలేనని ప్రధాన కార్యదర్శి ఉద్యోగుల ప్రతినిధులకు జవాబిచ్చారు.

భారత్ పటిష్టంగా వున్నప్పుడే ప్రపంచ శాంతికి తోడ్పడ గలదు: ప్రధాని ఉద్ఘాటన

సబతు, జూన్ 3: భారతదేశం సమైక్యంగాను, పటిష్టంగాను వున్నప్పుడు మాత్రమే ప్రపంచశాంతికి తోడ్పడటం సాధ్యపడుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

ఇక్కడి గూర్కా శిక్షణకేంద్రంలో గూర్కా సైనికులు, అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మనదేశం ఆత్మరక్షణకోసం అవసరమైన సామగ్రిని స్వదేశంలోనే తయారు చేయాలని కృతనిశ్చయంతో వున్నదని చెప్పారు.

శ్రీమతిగాంధి నేటి ఉదయం హెలికాప్టర్‌లో ఇక్కడకు వచ్చారు. వీరివెంట హిమాచలప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. పార్మార్, లెఫ్టినెంట్ జనరల్ టి. ఎస్. రాయినా, శ్రీ రాజీవ్‌గాంధిలు వున్నారు.

సైనిక దళాలకు ప్రజల సహకారం, మద్దతు అవసరమని దేశం విజయం సాధించడానికి ప్రజల మద్దతు అవసరమని ప్రధాన మంత్రి అన్నారు.

ఏ దేశాన్ని మనం గ్రుడ్డిగా అనుసరించదలచలేదని, కాని ఆధునికశాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకొనరాదని అర్థంకాదని, ఈ ముఖ్య విషయంలో మనకు ఎట్టి అరమరికలేవని, శాస్త్ర, సాంకేతికరంగాలలో ప్రయోగమిస్తేనే దేశరక్షణకు అవసరమైన కొత్త ఆయుధాలను తయారు చేసుకోగలమని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

—:o:—

తెలంగాణా హక్కుల సంఘం విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 3: మూడేళ్ల రాజధానీలో వుంటే స్థానికుడు అనే నిర్వచనం కిందకు వస్తుందని వింటున్నామని, అది తెలంగాణాకు న్యాయం చేసినట్లు కాదని తెలంగాణా హక్కుల రక్షణ సంఘ అధ్యక్షులు శ్రీ ప్రేమానంద్ తెలంగాణా శాసనసభ్యులకు జాబు వ్రాశారు.

కొత్త ప్రభుత్వం వచ్చి ఆరు మాసాలు అయినా తెలంగాణా హక్కుల రక్షణకు ఏమీ చెయ్యలేదని, కొన్ని సంస్థలకు వేసే అధ్యక్షులలో కనీసం మూడవ వంతు అయినా తమ ప్రాంతానికి వచ్చేటట్లు చూడాలని ఆయన కోరారు. తెలంగాణా వారి హక్కులను రక్షించలేకున్నవాడు చేతకాదని శాసనసభ్యులు రాజీనామా ఇవ్వడం మంచిదని ఆయన కోరారు. ఈ నెలలోనే తాము కొత్త సదస్సు జరుపుతామని, ఆ లోపల శాసన సభ్యులు ఒక నిర్ణయం చేసుకోవాలని ఆయన సూచించారు.

టాక్సీల పర్మిట్లు

హైదరాబాదు, జూన్ 3: తమిళనాడుతో ఒడేపా వన్ను ప్రతిపదికపై ఈ అంతర్రాష్ట్ర టాక్సీ పర్మిట్లలో ఖాళీలను భర్తీ చేయాలని నిశ్చయించినట్లు రాష్ట్ర రవాణా సంస్థ కార్యదర్శి ప్రకటించారు. ఈ పర్మిట్లు కావలసిన వారు కార్యదర్శికి ఈ నెల 30 వ తేదీలోగా దరఖాస్తు చేయాలి. విద్యావంతులయిన నిరుద్యోగ ఇంజనీర్లకు, డిప్లొమా హోల్డర్లకు, పట్టభద్రులకు, సహకార సంఘాలకు ప్రత్యేక కోటా ఏర్పాటు చేశారు.

నేయి ధర తగ్గింపు

హైదరాబాదు, జూన్ 3: నేయి ధరను కిలోకు రెండు రూపాయల చొప్పున తగ్గించినట్లు ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ నేడిక్కడ ప్రకటించింది.

నేయి వాడకందారుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ధరను తగ్గించినట్టు సంస్థ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

పాలధరను ఉత్పత్తిదారులకు చెల్లించడానికి 20 పైసల చొప్పున పెంచినప్పటికీ వినియోగదారులకు అమ్మే ధర 16 పైసల చొప్పున మాత్రమే పెంచడం జరిగిందని, ఈ ప్రకటనలో పేర్కొన్నది.

ఉత్పత్తిదారుల కొరకుచేసిన 20 పైసల పెంపుదల సెప్టెంబరు ఆఖరు వరకు అమలులో ఉంటుందని, పెరుగుతున్న ధరలు, ఇతర ఖర్చుల దృష్ట్యా పాలధర పెంచవలసి వచ్చినట్లు సంస్థ వివరించింది.

పాలు సప్లయి రేటు 16 పై. పెంపు

విజయవాడ, జూన్ 3: పాల ఉత్పత్తిదారులకు పాలరేటును పెంచినందున, వాడకందార్లకు సీసాల ద్వారా సప్లయి చేసే పాలరేటు 4.5 శాతం కొవ్వు ఉన్న పాలకు లీటర్‌కు రు. 1—60 చొప్పున, అరలీటరుకు 0—80 పైసలు చొప్పున ఈ నెల 5వ తేదీ ఉదయం నుంచి విజయవాడలోను, ఇతర బస్తీలలోను సప్లయి చేస్తారని విజయవాడ పాల ప్రాజెక్టు వారు నేడొక ప్రకటన చేశారు.

విఫలయత్నం

టోక్యో, జూన్ 3: భారత్ అణుశక్తి పరీక్షి జరిపినందుకు వ్యతిరేకంగా భారత్‌కు ఆర్థిక సహాయం నిలిపి వేయడానికి అంతర్జాతీయంగా చర్యలు తీసుకునేటట్లు చేయడానికి జపాన్ విఫలయత్నం చేసింది.

"డబ్బు డబ్బు హుత్, ఎక్కడికెళ్లావ్ హుత్!"

నేటి ఎం. బి. బి. ఎస్. ల కన్నా అన్ని విధాల పాత ఎల్. ఎం. పి. డాక్టర్లే ఉత్తమం

స్వకీయ విలేఖరి

విశాఖపట్టణం, జూన్ 3: వైద్యంలో పూర్వ ఎల్. ఎం. పి. లకు ఉన్న విజ్ఞానం గాని, విశ్వాసం గాని నేటి ఎం. బి. బి. ఎస్. డిగ్రీలు పొందిన వారికి లేవనీ, చికిత్సలో కూడా మొదటి వర్గం వారివే పైచేయి అనీ తమ అభిప్రాయమని యూనియన్ సర్వీసెస్ ఇంటర్వ్యూ బోర్డు అధ్యక్షుడు ఒక నివేదికలో పేర్కొన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖకు, రైల్వేలకు దేశంలోని వివిధ పాంతాలకు చెందిన అభ్యర్థులను ఈ బోర్డు ఇంటర్వ్యూ చేసింది.

ఈ నివేదికను ఆంధ్రలోని అన్ని వైద్య కళాశాలలలోని ప్రొఫెసర్లకు, వివిధ శాఖల అధిపతులకు గత నెలాఖరు ప్రాంతంలో పంపించారు.

1967 లోను, 68 లోను ఈ బోర్డు జరిపిన ఇంటర్వ్యూలు ఆధారంగా ఈ నివేదిక రూపొందించారు. బోర్డు అధ్యక్షుని పేరును మాత్రం వెల్లడించలేదు.

వైద్య కళాశాలలను నిర్వహించవానికి శిక్షణ పొందిన అధ్యాపకులు తగినంత మంది లభించేవరకు కొత్త వైద్య కళాశాలలను నెలకొల్పడాన్ని విరమించాలనీ, వైద్య శాస్త్రంలో తగిన విజ్ఞానం లేకుండా భారీ ఎత్తున మెడికల్ గ్రాడ్యుయేట్లను తయారు చేయడం వల్ల చికిత్సలో ప్రమాణాలు తగ్గిపోగలవనీ ఈ విధంగా నాణ్యత దెబ్బతినగలదనీ ఆయన ఈ నివేదికలో పేర్కొన్నారు.

ఇంటర్వ్యూకు వచ్చిన పలువురు అభ్యర్థులకు వైద్యంలో ప్రాథమిక సూత్రాలు, సిద్ధాంతాలు తెలియవనీ, వైద్యం, శస్త్రచికిత్స, ప్రసూతి శాస్త్రాలలో ప్రశ్నలకు జవాబులు చెప్పలేక పోయారనీ పేర్కొన్నారు. కొత్త కాలేజీల నుంచి వచ్చిన వారే గాక, మద్రాసు, బొంబాయి, కలకత్తా వైద్య కళాశాలలనుంచి వచ్చినవారి పరిస్థితి కూడా యిదే విధంగా ఉన్నదని తెలిపారు.

ఒక అభ్యర్థి ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ పడదెబ్బ తగిలిన వానికి దళసరి బ్యాండేజ్ కప్పులాగని చెప్పాడు. విరేచనాలు ఉదరవ్యాధి (గాస్ట్రో ఎంటిరిటిస్) వంటి సాధారణ అంటు వ్యాధులకు లేడాను పెక్కుమంది చెప్పలేక పోయారు.

తగినంత ప్రాక్టీసు గాని, ప్రాతిపదిక విజ్ఞానం గాని లేకుండా ఎం. డి., ఎం. ఎస్. పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీల కోసం తహతహ ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తున్నదని నివేదికలో తెలిపారు. ఎం. డి., ఎం. ఎస్. డిగ్రీలు గల కొంతమందికి మూడవ సంవత్సరం వైద్య విద్యార్థికి గల జ్ఞానమైనా లేదన్నారు.

బోర్డు అధ్యక్షుని అభిప్రాయాలతో బోర్డులోని ఇరవ సభ్యులంతా ఏకీభవించారు. బోర్డులోని వారంతా వైద్య వృత్తిలో ఎంతో కాలం గడిపిన వారు, వీరంతా వివిధ వైద్య కళాశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన వారు, వైద్య శాస్త్రంలోని వివిధ విభాగాలలో నిపుణులు. వీరికి ఈ ఇంటర్వ్యూలు కనువిప్పు అయ్యాయని నివేదికలో పేర్కొన్నారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, జూన్ 3: విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 104.5 డిగ్రీలు, (ఫారన్‌హీట్).

భారత్‌తో చర్చలకు పాక్ విముఖత: స్వరణ్‌సింగ్ విస్మయం

అమృత్‌సర్, జూన్ 3: భారత్, పాక్ ప్రతినిధుల మధ్య ఈ నెల 10 వ తేదీన జరుగవలసిన చర్చలను పాకిస్తాన్ ఏకపక్షంగా ఎందుకు విరమించుకున్నదీ తనకు అర్థం కావడం లేదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడిక్కడ చెప్పారు.

రెండు దేశాల మధ్య తంతి, తపాలా ప్రయాణ సంబంధాల పునరుద్ధరణపై చర్చలు జరుగవలసి వున్నది.

భారత దేశం శాంతి ప్రయోజనాల కోసం ఇటీవల జరిపిన అణుశక్తి పరీక్షపై పాక్ ప్రధాని భుట్టో, ఇతర పాక్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఈ ప్రచారమంతా తమ నాయకత్వాన్ని కాపాడుకోడానికి మాత్రమే వారు చేస్తున్నట్లు భావించవలసి వస్తుందని ఆయన అన్నారు.

పాక్ ప్రజలతో శాంతి సామరస్యాలతో కలసి మెలసి జీవించాలని భారత్ కోరుతున్నదని ఎమర్జెన్సీ దేదరించడం తమ ఉద్దేశం కాదని పునరోగమించాలన్న దృష్టితోనే భారత్ కృషి చేస్తున్నదని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

యురేనియం, ఖనిజ సంపదల అన్వేషణకు భారత్ అణుశక్తిని విని యోగించగలదని, ఇటీవల జరిపిన అణుశక్తి పరీక్ష ద్వారా ఏ అంతర్జాతీయ ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘించలేదని ఆయన చెప్పారు.

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో భారత్ పురోగమించి బలపడితే ఆస్ట్రేయాసియాలో శాంతికి హామీ వుండగలదని శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

—:o:—

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 3: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ వేళ విమానంలో ఢిల్లీ వెళ్లారు. జూన్ 6వ తేదీన తిరిగివస్తారు. అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ శంకర్‌దయాల్‌శర్మతో ఆంధ్రప్రదేశ్ నుంచి శాసన మండలికి శాసనసభా నియోజకవర్గం నుంచి పోటీ చేయవలసిన కాంగ్రెసు అభ్యర్థుల బాదితా గురించి, జిల్లా కాంగ్రెసు సంఘాల ఏర్పాటు గురించి మాట్లాడుతారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ఢిల్లీలోనే ఉన్నారు.

గ్రామాలలో వైద్యసౌకర్యాల విస్తరణకు కృషి: మంత్రి శ్రీ రాజమల్లు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3: ప్రస్తుతం గ్రామాలలో వైద్యసదుపాయాలు లభించంతగా లేనందున రాష్ట్రంలోని మారుమూల గ్రామాలు సహా అన్నిప్రాంతాలకు వైద్యసౌకర్యాలు విస్తరింపజేయడానికి తాను గట్టిగా కృషిచేయగలనని రాష్ట్ర ఆరోగ్య, వైద్యశాఖామంత్రి శ్రీ కె. రాజమల్లు నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

అభివృద్ధిలేకపోవటం తాను చాలా ఆందోళన చెందుతున్నానని, మంచుల వ్యాపారులు బలంచేత ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన అన్నారు.

వైద్యరాష్ట్రం మూడు విభాగాలుగా చేశామని, పేర్కొక్కదానికి ప్రత్యేకవైద్యులుంటారని, దీనివల్ల ఈ శాఖలు తమ విధులను చాలా సమర్థవంతంగా నిర్వహించగలవని మంత్రి తెలిపారు.

ఒక విభాగం వైద్యసేవకు, వైద్యవిద్యకు పనిచేస్తుంది. ఈ శాఖకు డాక్టర్ ఎస్. ఆర్. వి. స్వామి. ఈ శాఖావారు ప్రజారోగ్యం, కుటుంబ నియంత్రణ, అభివృద్ధి విషయాలు చూస్తారు.

కేంద్రీకరణ అయిన రెండవ విభాగం ఏర్పాటుచేయబడింది. దీనికి డాక్టర్ డి. రాజేంద్రరావు డై

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ శు. పూర్ణిమ 1974 వ సం. జూన్ 4 మంగళవారం మంగ : శు. పూర్ణిమ : రా. 3.40 అమావాస్య: రా. 8.26, వర్జ్యం : రా. 2.30 మొదలు 4.14 వరకు.

1974 వ సం. జూన్ 5. బుధవారం బుధ: బ. పాడ్యమి రా. 5.12, జ్యేష్ఠ: రా. 10.28, వర్జ్యం: లేదు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒకులేయని యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
పొలులకు నవి సేయకునిని
పరాయణము పరమ ధర్మవధముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. జ్యేష్ఠ శు. పూర్ణిమ మంగళవారం

గృహసౌకర్య పథకాలు

—:o:—

మదరాసులో సమావేశమయిన గృహ సౌకర్యాల కల్పన, పట్టణ ప్రాంతాల అభివృద్ధిశాఖ మంత్రులు కేంద్ర ప్రభుత్వం మీద మరికొంత భారం వేశారనిపిస్తుంది. దేశం అంతటికీ వర్తించే గృహ సౌకర్యం విధానాన్ని తయారు చెయ్యటానికి ఒక "కమిషన్"ని వెయ్యవలసిందిగా వారు కేంద్రాన్ని కోరారు. ఈ సూచనతో బాటు ఇతర సూచనలని కొన్నిటిని కూడా చేశారు. కార్మికులకి, బలహీన వర్గాలకి ప్రత్యేక పదుపాయాలు కల్పించాలనీ, భూమిని వశపరచుకొనే చట్టాలని తగిన విధంగా పరిశీలించాలనీ, గ్రామ ప్రాంతాలలో గృహసౌకర్యాలని పెంచటానికి ఆర్థిక సంస్థని ఒక దానిని నెలకొల్పాలనీ, అయిదవ ప్రణాళిక కాలంలోనే కనీసపు టవసరాల కార్యక్రమాన్ని కేంద్రం కొనసాగించాలనీ, ఇళ్లు కట్టటానికి కావలసిన సరుకు తయారీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనీ, నిర్మాణంలో పొదుపు చేసే పద్ధతులని పరిశీలించాలనీ సమావేశమయిన మంత్రులు సూచించారు. ప్రభుత్వమే అన్ని రకాల భారాలని మీద వేసుకొనటం వలన ఇబ్బందులు కొన్ని ఎక్కువ అవటంలో ఆశ్చర్యం లేదు. సిమెంటు, ఉక్కు, విద్యుచ్ఛక్తి మొదలయిన వాటి కొరత తీవ్రంగా ఉన్నప్పుడు గృహ నిర్మాణం తగ్గక మానదు. ప్రభుత్వ కార్యాలయాలని కట్టడంలో పొదుపు లేనప్పుడు ఇతరులు పొదుపు చేస్తారని ఎదురు చూడటం వాస్తవిక దృష్టిని సూచించదు. నివాసానికి ఇళ్లు మానవుల ముఖ్యావసరాలలో ఒకటి కింద వస్తాయి. దేశంలో జరుగుతున్న అన్ని రకాల అభివృద్ధిలోనూ గృహనిర్మాణం ఒక అంతంగా ఉంటుంది. దానిని చేరు చేసి పరిశీలించటం వలన కలిగే ప్రయోజనం ఏదీ ఉండదు. నాలుగవ ప్రణాళిక కాలంలో ప్రభుత్వం తలపెట్టిన గృహ నిర్మాణ పథకాల విలువ సుమారు రు. 124 కోట్ల చిల్లర ఉంటుందని అంచనా వెయ్యబడింది కాని ఇది రు. 140 కోట్లకి పెరిగినట్లు ఇటీవలే వెలువడిన వార్తలు కొన్ని తెలుపుతున్నాయి. ప్రస్తుతం అవసరం కన్నా తక్కువ అయిన గృహాల సంఖ్య సుమారు రెండు కోట్ల పది లక్షలు ఉంటుందని నిపుణులు ఊహిస్తున్నారు. ఈ అంకెలో ఒక కోటి ఎనభయి లక్షలు గ్రామ ప్రాంతంలో ఉంటాయట. ఈ కొరతలని తగ్గించటానికి జరిగే నిర్మాణాలు సుమారు పదకొండు లక్షల ఏభయి వేలు మాత్రమేట. ఈ అంకెలని బట్టి జరుగుతున్న ప్రయత్నాలు ఎంత అసంతృప్తికరంగా ఉన్నాయో తెలుసుకొనవచ్చు.

విజ్ఞాన వేత్తల మార్పిడికి సంస్థ ఏర్పాటు: భారత్, అమెరికాల కృషి

న్యూయార్క్, జూన్ 3: విద్యార్థులను, విద్యావేత్తలను, శాస్త్రజ్ఞులను, పండితులను, ప్రచురణకర్తలను పరస్పరం ఉభయదేశాల మధ్య ఇతోధికంగా మార్పిడిచేసుకొనేందుకు వీలు చేసే ఒక వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రస్తుతం కృషి జరుగుతున్నది.

నిన్న ఇక్కడ బ్రూక్లిన్ సొసైటీస్ గ్రంథాలయంలో భారత పుస్తక ప్రదర్శన — ఇండియా బుక్‌ఫెయిర్— ప్రారంభం చేసిన సందర్భంలో పై విషయం భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ ప్రకటించారు.

భారత వాద్య సంగీతం ఆ గ్రంథాలయంకి చెందిన బ్రహ్మాండమైన హాలులో ప్రతిధ్వనిస్తూ ఉండగా, యీ ప్రదర్శన ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రేక్షకుల ఎదుట శ్రీ కౌల్ ఒక వ్యోమిని వెలిగించారు.

రాసున్న వారం రోజులూ, "భారత వారోత్సవాలు"—ఇండియా వీక్— లని బ్రూక్లిన్ బరో అధ్యక్షులు ఒక ప్రకటన జారీ చేశారు.

ఈ సందర్భంగా పంపిన ఒక సందేశంలో న్యూయార్క్ మేయరు భారత్, అమెరికా ప్రజల సన్నిహిత సంబంధాలని ప్రముఖంగా పేర్కొన్నారు.

అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ రోపాటు కలిసి, సైన్సు సోర్కానీ వ్యవస్థ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలను గురించి శ్రీ కౌల్ ఎక్కువ ఏమీ వివరించ లేదు.

పారిస్, జూన్ 3 : తొమ్మిది రాష్ట్రాలు పశ్చిమ బర్లిన్ సంఘాన్ని పునరుజ్జీవింపజేయాలని ప్రయత్నం, ఐక్యరాజ్యసమితి ఏకాభిప్రాయానికి వచ్చాయి.

ఏజెంట్లు కావలెను

ఈ ప్రాంతి పూళ్ళలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, సచిత్రవారపత్రిక సరియు భారతులను వారి స్వంత బాధ్యతపై [illegible] కొనుటకు కమీషన్ వెండర్లు కావలెను

[illegible]	—	[illegible]
[illegible]	—	"
[illegible]	—	"
[illegible]	—	"

[illegible], ఆంధ్ర

రెండు సంవత్సరాలలో హరిజనులకు భూములు

విజయవాడ, జూన్ 3 : హరిజనులలో భూములులేనివారికి, బలహీన వర్గాలకు భూమి పంపిణీ చేసే ప్రభుత్వం కార్యక్రమం వచ్చే రెండు సంవత్సరాలలో పూర్తి అవుతుందని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి చెప్పారు.

గుంటూరుజిల్లా సత్తెనపల్లిలో హరిజనులకు బలహీన వర్గాలకు 250 భూమిముక్కలు ఆయన పంచిపెట్టారు. హరిజనులకు బలహీన వర్గాలకు యిళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి రు 1.5 కోట్ల యీ సంవత్సరంలో ప్రభుత్వం కేటాయించిందన్నారు.

—:o:—

చైతన్య ప్రభృతుల విడుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3 : దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల నాయకులు శ్రీ ఎ. వి. కె. చైతన్యతో సహా ప్రస్తుతం బెంబోల్లోఅంతరంగిక భద్రతాచట్టం క్రిందవున్న మొత్తం 12 మంది రైలు ఉద్యోగుల ప్రతినిధులను రాష్ట్ర ప్రభుత్వం నేడు విడుదల చేసింది.

ఇండోర్, జూన్ 3: నర్మదానది జలాలపై గుజరాత్— మధ్యప్రదేశ్‌ల మధ్య వున్న వివాదాన్ని ట్రిబ్యునల్ పరిశీలనకు పంపడానికి తనకు అభ్యంతరం లేదని మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి ఇక్కడ చెప్పారు.

అసెంబ్లీరద్దును వ్యతిరేకిస్తూ బీహార్ సి.పి.ఐ. ప్రదర్శన

పాట్నా, జూన్ 3: బిహార్ శాసనసభను రద్దు చేయరాదని నినాదాలు చేస్తూ వేలాది మంది సి. పి. ఐ. కార్యకర్తలు, పద్దతు దార్లు నేడు పాట్నాలో పెద్ద పూరేగింపు జరిపారు. మధ్య పాట్నాలోనిగాంధి మైదానం నుంచి వర్షిమ పాట్నాలోని రాజభవన్‌వరకు ఐదు కిలో మీటర్ల దూరం— ఈ పూరేగింపు రెండు గంటల పాటు సాగింది.

పూరేగింపులో రెండు లక్షల మంది పాల్గొన్నారని పూరేగింపునకు నాయకత్వం వహించిన రాష్ట్ర సి. పి. ఐ. కార్యదర్శి శ్రీ జగన్నాథ్‌సర్దార్ చెప్పారు. అయితే 30 నుంచి 60 వేల మంది వరకు ఉండవచ్చునని ఇతరులు అంచనా.

మొదటి వేయి గజాల వరకు వరుసకు సుమారు 12 మంది వంతున ఉన్నారనీ, ఆ తర్వాత ముగ్గురు, నలుగురు వంతున ఉన్నారనీ పి. టి. ఐ. విలేఖరుల కథనం.

పూరేగింపులో పాల్గొన్నవారు ఎర్ర జండాలను పట్టుకుని "అక్రమ లాభాలను ఆర్జించే వారిని, బ్లాక్ మార్కెటీర్లను జైళ్లలో పెట్టాలి, ఆహారధాన్యాలు, వస్త్రాలు, చక్కెర టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. ఆహార ధాన్యాలు వస్త్రాలు, చక్కెర,కిరోసిన్ చౌకగా అమ్మాలి. పెద్ద ఉత్పత్తి దారుల వద్ద ఉన్న నిల్వలను స్వాధీనం చేసుకోవాలి. యువకులు కళ్లు, తెరచి, అత్యవసర వస్తువుల అక్రమ నిల్వలు ఉన్న గోదాముల్ని దాడి చేయాలి. అవినీతి పరులైన మంత్రులను, అధికారులను జైళ్లలో పెట్టాలి, మిగులు భూములను భూమి లేని వారికి పంచాలి" అని నినాదాలు చేశారు.

పట్టణంలో 144 వ శక్షన్ అమలులో ఉన్నందున, పూరేగింపు జరపడానికి సి. పి. ఐ. అనుమతిని తీసుకుంది. పూరేగింపునకు రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ జగన్నాథ్‌సర్దార్, పార్లమెంటు సభ్యులు భోగేంద్రజా, రామావతార్ శాస్త్రి, భోలాప్రసాద్, బిహార్ శాసనసభలోని 30 మంది పార్టీ సభ్యులు నాయకత్వం వహించారు.

ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసేందుకు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. అన్ని కీలక ప్రాంతాలలోను రైఫిల్ పోలీసుల బృందాలు పెట్టారు. పూరేగింపునకు ముందు, దీపావళి లాంటివి పోలీసులు ఉన్నారు.

స్వావలంబనం సాధనకు భూటాన్ కృషి : రాజు జిగ్మీవాంగ్ ఛుక్ ప్రకటన

తింపు, జూన్ 3: భూటాన్ రాజు జిగ్మీ సింఘేవాంగ్‌ఛుక్ రాజ్యసింహాసనాన్ని అధిష్ఠించిన అనంతరం స్టేడియంలో ఏర్పాటుచేయబడిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తమ దేశానికి భారత్ మహత్తరమైన సహాయం అందజేస్తున్నదని కృతజ్ఞతలు తెలియజేశారు.

భారత్ తమకు మంచి మిత్రదేశమని, పెక్కు దేశాలు భూటాన్‌కు ఏటా ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని ఇతోధికంగా చేస్తున్నవని, తమ దేశంలో సాంఘిక, ఆర్థికాభివృద్ధి పథకాలు కొద్ది సంవత్సరాల క్రితమే ప్రారంభమైనప్పటికీ దేశం ఎంతగానో పురోగమించినదని ఆయన అన్నారు.

ప్రభుత్వ ఖర్చులకు సరిపడిన ఆదాయం లభించడంలేదని అందుచేత ఆర్థిక స్వావలంబనకు గట్టిగా కృషి చేయవలసి ఉన్నదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భూటాన్‌లో జనసంఖ్య తక్కువని, సహజవనరులు అపారంగా కలవని ప్రణాళిక చక్కగా రూపొందిస్తే ఆర్థికస్వావలంబనాన్ని సాధించగలదని భూటాన్ రాజు పేర్కొన్నారు.

తన పట్టాభిషేక మహోత్సవానికి వచ్చిన వివిధ దేశాల అధినేతలకు, దౌత్య ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కొచ్చిన్, జూన్ 3: ప్రేమ్‌నజీర్, ప్రసిద్ధ మళయాళీ చలనచిత్ర నటుడు 300 పిల్లలకు పూర్తి చేసిన సందర్భంలో నిన్న ఇక్కడ ఘనంగా సన్మానం జరిగింది.

సకాలంలో రైతులకు ఎక్కువగా ఎరువుల పంపిణీ

విజయవాడ, జూన్ 3: సకాలంలో రైతులకు ఎక్కువగా ఎరువులు సప్లయి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని జిల్లా రైతు కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో కోరారు. శాసనసభ్యుడు శ్రీ కటారి సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

సాగు తొందరగా పూర్తి అయే విధంగా డెల్టా కాలువల మార్పు చేయాలని కోరారు. చెక్‌పోస్టుల రద్దు చేయాలని అధికారులు రైతుల పై జులుం చేయడాన్ని అరికట్టాలని కోరారు.

అన్ని గ్రామాలలోను చౌక డిపోలు ప్రారంభించాలని రైతులకు సరసమయిన ధరలకు పంచి ప్రత్తి విత్తనాలు సరఫరా చేయాలని తీర్మానించారు. అప్పులను తిరిగి చెల్లించడానికి వీలవ్ పట్టే లేకుండా డిసెంబరు ఆఖరు వరకు వ్యవధి కావాలన్నారు.

జిల్లా రైతు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బండి శ్రీమన్నారాయణ స్వాగతం చెప్పారు. మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు కూడా ప్రసంగించారు.

బలహీన వర్గాల పట్ల నిర్లక్ష్య వైఖరి : రాజారామ్ నిశిత విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3 : బలహీనవర్గాల సంక్షేమంకోసంపాటుపడతామని చెబుతూ అధికారాన్ని హస్తగతం చేసుకున్నవారు ఆ వర్గాలను అణచివేస్తూ తీరనిఅపచారం చేస్తున్నారని విద్యుత్‌శాఖమంత్రి శ్రీ బి. రాజారామ్ నిన్న సాయంత్రం విమర్శించారు.

పరిపాలనాయంత్రాంగం 90 శాతం అగ్రవర్ణాలచేతులలోవుండగా 85 శాతం జనాభాగల బలహీనవర్గాల శ్రేయస్సుకు తోడ్పడే కార్యక్రమాలు అమలు జరగవని ఆయన అన్నారు. నిన్న సాయంత్రం యిక్కడ ఆంధ్రప్రదేశ్ బలహీనవర్గాల కాంగ్రెసు అర్థనైజర్ల శిక్షణ శిబిరానికి శ్రీ రాజారామ్ ప్రారంభోత్సవం చేస్తూ, శాసనసభ, మండలికి కాంగ్రెసు పక్షాన జరుగుతున్న అభ్యర్థుల యెంపికను నిశితంగా విమర్శించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు కేంద్ర రక్షణమంత్రి శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షత వహించారు. తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ సి. జగన్నాథరావు స్వాగతం చెప్పారు.

శ్రీ రాజారామ్ తన ప్రసంగం కొనసాగిస్తూ నూటికి 85 శాతం జనాభాపై బలహీనవర్గాలవారికి పట్టు మెంటు శాసనసభలో జనాభాదామాషాలో సీట్లుయివ్వకపోవడం సమాజస్థితిని సాధ్యమని పేర్కొన్నారు.

ఇటీవల శాసన సభ ఉప ఎన్నికలలో హరిజన రిజర్వుడు స్థానానికి మినహా ఏ యితర స్థానమూ బలహీనవర్గాలకు యివ్వలేదని ఆయన విమర్శించారు. శాసన మండలికి స్థానిక సంస్థలనుండి జరుగుతున్న ఎన్నికలలో ప్రస్తుతం మొదటబడిన తరగతులకు ప్రాతినిధ్యం లభిస్తున్నది మహిళ శ్రీమతి కుసుకుంతమ్మకు తిరిగి స్థానం కేటాయించడానికి అయన అన్నారు.

బలహీనవర్గాలు సమైక్యంగావుండాలనీ, అధికారంలోవున్నవారు వారిలోని కొందరిని తమకు మద్దతునిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

ఖమ్మంజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రాజారావు, ప్రస్తావించిన దేశ రాష్ట్రంలోనూ పేదవారికి సెంటుభూమి పంపిణీచేయలేదని, కాంగ్రెసులోని అభ్యుదయ వ్యతిరేక శక్తులు శ్రీమతి ఇందిరాగాంధిని ఆణచివేస్తున్నాయో లేక ఆమే విధానాలు మార్చుకున్నారో సందేహంగా వుందని అన్నారు.

బలహీనవర్గాలు స్వాతంత్ర్యం వచ్చి 26 ఏండ్లు అయినా అన్యాయాలకు అక్రమాలకు అత్యాచారాలకు గురివవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. బలహీన వర్గాలకు న్యాయం చేస్తామని అధికారంలోకి వచ్చినవారు ఆ జాబులను అణగద్రొక్కుతున్నారని చెప్పారు. దారిద్ర్య నిర్మూలనకు బలహీన వర్గాలవారు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సుందరకాండ

60 వ సర్గ

—యామిజాల పద్మనాభస్వామి

సీతాదేవినిం సంక్రుద్ధుడై
మహాని రభుకుంబరావ్ 4
అంతం నాయుతుం శిష్టు
నిష్ట లక్ష్మంతు వారా :

ఈ సారుసిద్ధంగా లేకి అంత నీవు
పద్మాక్షంలో చేయకంగ బలాలో మీ
అంత సరిగి నాశం అయిందన్న వీరు.
మన వారికెవ్వరికీ ఏమి ఉండదు. అంతకూ
నీకి సహాక్రమ ప్రభావాన్ని చేయకనా
చూస్తూ కూర్చోవచ్చు.

అహమేకోపి పర్యాప్త
స్తురాక్షసగణం పురిమ్ 5
లాం అంతం తుమ్ హాయుల
రాణాం మ మహాబల

ఖరుడు మాటికి వస్తే, మిగిలిన వారు
మరణం సత్య లక్ష్మణ సగముతో అయినా,
అంతాధిపతి రాణాగ్నే జ్ఞరూపు వారి
నం చెయ్యడానికి.

కింపున స్వహితో పిత్రా
ల్పబద్ధ: కృతాత్మభి : 6
కృతాస్త్రైశ్చ్ఛన్నవైశ్చ్ఛీ
ర్భవద్భిర్వీరమత్రిభి:

ఇక మహాబలులారా, దేవాంశ సంభవులారా,
అస్త్రశస్త్రాలారా, సిద్ధులారా, అయిన
మీలోపల ఉంటే దుష్టులనేదేమున్నది?

వాయు మూర్యత్వే నైవ
ఉన్నా అంతేతి న శ్రుతమ్ 7
మమ మారుతి పరాక్రమాగ్నిచే అంత
ధ్వమయిందని విన్నాము. ఇంకేమంటి?

దృష్ట్వా దేవీ న జానీతా
ఇతి త్వత్తని వేదితుం
సయుక్తా మిమ పశ్యామ
భవద్భిర్యాత్ర పౌరుషమ్ : 8

ఇలా ఏకాక్రమాలతో జగత్ప్రసిద్ధులైన సీతమంటివారు సీతాదేవిని చూశామనుగాని, తోటలోని రాక్షసులు అని మనకు అన్నట్టుగా మాట్లాడుతూ అసలు సీతమ్మ కూడా రాలేదు.

(వ శేషం)

బాలిక అపహరణ: మానభంగం

గన్నవరం, జూన్ 3: ఇక్కడ నివసిస్తున్న 13 ఏళ్ళ బాలికను, ఫిబ్రవరి మూడవ తేదీన అంబడి పూడి శ్రీనివాసరావు, అతని భార్య రాజ్యం అపహరించి తీసుకువెళ్లారని ఆరోపణ ఫిబ్రవరి 20 వ తేదీన ఐ. పి. సి. 363 సెక్షన్ క్రింద గన్నవరం పోలీసులు కేసు రిజిస్టరుచేసి అపహరించబడ్డ బాలిక, ముద్దాయిల కొరకు గాలిస్తున్నారు.

గత నెల 28 వ తేదీ హైదరాబాద్‌లో సల్లకుంటలో నగర పోలీసులు ఆ బాలికను కనుగొని, అంబడి పూడి శ్రీనివాసరావును అరెస్టు చేయగా, వారిరువురిని, గన్నవరం పోలీసులు ఇక్కడకు తీసుకు వచ్చారు. సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. బి. రంజిత్ స్థానిక అడిషినల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు ముందర హాజరు పర్చగా ముద్దాయికి మేజిస్ట్రేట్ శ్రీ వెంకటనరసయ్య 15 రోజుల పాటు రిమాండ్‌లో వుంచుటకు ఆదేశించారు. ఆ బాలికను మెడికల్ పరీక్షకు పంపారు. అపహరణ తదుపరి శ్రీనివాసరావు ఆ బాలికను మానభంగం చేసి, యీ మధ్య కాలంలో ఆమెతో సంసారిక జీవితాన్ని గడిపినట్లు పోలీసుల సమాచారం ద్వారా తెలుస్తున్నది.

ఎస్. ఐ. శ్రీ రంజిత్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి)

మానభంగం ఆరోపణపై నిర్బంధం

రాజమండ్రి, జూన్ 3 : 12 సంవత్సరాల వయస్సు గల బాలికను మానభంగం చేశాడన్న ఆరోపణపై మొన్న రాత్రి ఒక గుడ్డల కొట్టు గుమాస్తాను పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు. బాలిక ప్రభుత్వ ఆసుపత్రిలో కోలుకుంటున్నది. దర్యాప్తు సాగుతున్నది.

ఎరువుల ధరల పెంపుదల: తిమ్మారెడ్డి, రంగా విమర్శ

హైదరాబాద్, జూన్ 3 : రసాయనిక ఎరువుల ధరలను రెట్టింపు చేయటంవలన వ్యవసాయోత్పత్తి దెబ్బతింటుందని భారత వ్యవసాయదారుల సమాజ్య ఉపాధ్యక్షుడు, మాజీ రాష్ట్రమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న హెచ్చరించారు. ఎరువుల ధరలు పెరగటం వలన ఆహారధాన్యాల ధరలు పెరుగుతాయనీ యిప్పటికే అధికధరలను చెల్లిస్తున్న వినిమయదారులకు యింకా దెబ్బతగులుతుందనీ ఆయన తమ ప్రకటనలో ఆందోళన వెలిబుచ్చారు.

ఎరువులను భారీ సబ్సిడీల ద్వారా సరఫరా చేయటం వలన ప్రభుత్వానికి ప్రతిసంవత్సరం 400 కోట్ల రూపాయలు నష్టం వస్తున్నదన్న మాట వచ్చిఅబద్ధమని ఆయన అంటూ వివిధ దేశాల నుండి ఏయే ధరలకు ఎంతెంత ఎరువులు దిగుమతి చేసుకున్నదీ లెక్కలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని సవాలుచేశారు.

ఎరువుల ధరల పెంపుదల విషయంలో శాసనసభ్యులు,ఎం. పి.లు ఏమిచేయబోతున్నారో తాము చేసిచూడదలచినట్లు శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

రంగా విమర్శ

నిడుబ్రోలు, జూన్ 3 : గ్రామీణప్రజల సమాజ్య అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా నిన్న ఒక ప్రకటన చేస్తూ, ఎరువుల ధరల పెంపుదల అధికోత్పత్తి వ్యతిరేక వైఖరి అని విమర్శించారు.

చిన్న రైతులను దెబ్బతీసే యీ చర్యను వెంటనే ఉప సంహరించాలని ఆయన ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

—:o:—

కొత్త సర్పింగ్ హోమ్

విజయవాడ, జూన్ 3: డాక్టర్ ఘట్టమనేని లక్ష్మీప్రసాద్ నెబర్‌ల్సన్ లక్ష్మీ సర్పింగ్‌హోమ్‌కు (గవర్నరుపేట) డాక్టర్ కానకనేని సదాశివరావు నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రసంగించారు.

—:o:—

ఆసియాకుసమిష్టి విపణి

న్యూఢిల్లీ, జూన్ 3 : ఆసియా సమిష్టి విపణి ఏర్పాటుకు బంగ్లా విదేశాంగమంత్రి డాక్టర్ కమాల్‌హుస్సేన్ తన సుముఖతను వ్యక్తం చేశారు. ఆసియా రాజ్యాలన్నీ దీనికి ఆకర్షితులవుతాయన్నారు.

అధికార భాష జిల్లా సమీక్షక సంఘం

విజయవాడ, జూన్ 3:తాలూకా స్థాయిల్లో తెలుగు అధికారభాషగా చేసిన తరువాత జరిగిన అభివృద్ధిని సమీక్షించడానికి ప్రభుత్వం జిల్లా సంఘాలను నియమించింది. కృష్ణా జిల్లా సంఘానికి జిల్లా కలెక్టరు అధ్యక్షులు, జిల్లాపరిషత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు, డి.ఆర్.ఒ శాసనసభ్యులు శ్రీ కు తి వరోజని ఆనందరావ్, శ్రీ పి. వెంకట్రావు ఎం. ఎల్. సి., శ్రీ టి. కుటుంబరావు శ్రీ భాగవతుల కుటుంబరావు సభ్యులు.

—:o:—

మద్రాసు, జూన్ 3: మద్రాసు నగరంలో నిన్న ఉష్ణోగ్రత, ఈ సంవత్సరంలో ఎన్నడూ లేనంతగా వుంది. రికార్డయిన గరిష్ట ఉష్ణోగ్రత 40.1 డిగ్రీలు.

బీహారులో సి. పి. ఐ. పాత్ర: జనసంఘ్ విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 3 : బీహార్ శాసనసభను రద్దుచేయాలని జనసంఘ్ కార్యవర్గం నిన్న పునరుద్ఘాటించింది. జయప్రకాశ్‌నారాయన్ నాయకత్వాన జరుగుతున్న పోరాటాన్ని పూర్తిగా బలపర్చగలమని కూడా జనసంఘ్ కార్యవర్గం ప్రకటించింది.

కార్యవర్గం నిన్న ఆమోదించిన తీర్మానంలో సి. పి. ఐ. ని నిశితంగా విమర్శిస్తూ కమ్యూనిస్టు పార్టీ ప్రజాజీవితానికి దూరమై బీహారులో కాంగ్రెసుకు పెంపుడుపిల్లవలె తయారవుతోందని పేర్కొన్నారు.

జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ అద్వాని విలేఖరులతో మాట్లాడుతూ, జూన్ 5 వ తేదీన శ్రీ జయప్రకాశ్ నారాయన్ నాయకత్వాన ప్రదర్శనలు జరుగునప్పుడు సి.పి.ఐ. ఏదో ఒక రకంగా దవర్జన్యాలను రెచ్చగొట్టి గందరగోళం సృష్టిస్తుందేమోనన్న భయాన్ని వెలిబుచ్చారు. కార్యవర్గం తీర్మానాలను శ్రీఅద్వానీ పత్రికలకు తెలియ జేశారు. రెండు నెలల నుండి బీహార్‌లో అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా ఉద్యమం సాగిస్తుండగా సి. పి. ఐ. మటుకు దవర్జన్యాలను రెచ్చగొడుతున్నదని ఒక తీర్మానంలో కార్యవర్గం విమర్శించింది.

పేరేచర్లలో షెడ్యూల్ తరగతుల పారిశ్రామిక వాడకు శంకుస్థాపన

గుంటూరు, జూన్ 3 : ఇప్పటికు 7మైళ్ళ దూరంలోగల పేరేచర్లదగ్గర గుంటూరుజిల్లా షెడ్యూల్ తరగతులు వెనుకబడిన కులాల సహకార పారిశ్రామికవాడ భవనానికి జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య నిన్న శంకుస్థాపన చేశారు.

ఉత్సవానికి రాష్ట్ర మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు.రాష్ట్రంలో మొదటిసారిగా షెడ్యూల్‌తరగతులు, వెనుకబడిన తరగతులకు యిట్టి పారిశ్రామికవాడనే ప్రారంభించినందుకు జిల్లా కలెక్టరును మంత్రి అభినందించారు. 88 మంది భూమిలేని పేదలకు మంత్రి పట్టాలను పంచిపెట్టారు. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ ఎ. పాపారావు స్వాగతం చెప్పారు.

శివాజీఆదర్శాల ఆచరణ: రక్షణ మంత్రి విజ్ఞప్తి

బొంబాయి, జూన్ 3 : దేశాభ్యుదయానికై శివాజీ ఆదర్శాలను ప్రజలు ఆచరించాలని చత్రపతిశివాజీ పట్టాభిషేక త్రిశతజయంత్యుత్సవాల సందర్భంగా జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నిన్న అన్నారు.

చత్రపతిశివాజీ హిందూ రాజ్యాన్ని నెలకొల్పాలని ప్రయత్నించినట్లు అనుకోవటం తప్పనీ, ఆయన భారతీయ రాజ్యాన్ని నెలకొల్పటానికి జీవితాన్ని అంకితం చేశారనీ రక్షణ మంత్రి వివరించారు.

—:o:—

బస్సు ప్రమాదంలో 7 గురి మృతి

పాట్నా, జూన్ 3: నిన్న ఉదయం ఇక్కడకు సమీపంలోని ఒక గ్రామం వద్ద ఒక ప్రయివేటు బస్సు 40 అడుగులలోతుగల కందకంలోపడి ఏడుగురు మరణించారు. మరి 49 మంది గాయపడ్డారు.

బస్సు పైరు ఒకటి బద్దలై ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తున్నది. బస్సుడ్రయివరు క్రిందకు ఉరికి పారిపోయాడు. గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు.

—:o:—

కైరో, జూన్ 3 : పోలండ్‌కు చమురు సప్లయి విషయమై గత అక్టోబరులో విధించిన నిషేధాలను కొనసాగించాలని అరబ్ చమురుదేశాల మంత్రులు నిన్న నిర్ణయించారు. మళ్ళీ జూలై 10న ఇక్కడ సమావేశమై వీరు ఈ నిషేధాలను గురించి తిరిగి పరిశీలిస్తారు.

'పిచ్చి పుల్లయ్య'

నత్తెయ్య, రాంబాలు, బుల్లోడు,దేవుడమ్మ పాత్రలను పోషించిన వ్యక్తి దరించే గమ్మత్తయిన వేషం యిది. ఆద్యంతం నవ్వులబల్లకురిపించే నవ్వించే పాత్ర యిది. ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మింపబడే కథ యిది.

ఈ చిత్రానికి గ్రామసీమల అవస్థకత పుట్టిది. అందుకే ముఖ్యమన్నివేళాల చిత్రీకరణను కోవసీమలో పెట్టుకోవడం జరిగింది.

ఆమాయకుడి పాత్రలను పోషించడంలో ప్రతిభ పున్నవాడు అని ప్రజలచేత అంగీకరించబడినవాడు గనుక వాళ్లకు యిష్టమైన వేషాన్ని వేస్తున్నాడు.

హాస్యం మాత్రమేగాక మిగతా ఎనిమిది రసాలు యీ కథలో మిళితమై వున్నాయి. ఈ చిత్రాన్ని వచ్చేనెల ప్రారంభించాలని శ్రీరమణచిత్ర అనుకొంటుంది.

పిచిపుల యగ్గా నటిస్తున్నది చలంగారే.

దినఫలం

4-6-1974 మంగళవారం
శక సం. 1896 జ్యేష్ఠమాసం 14

★ మేషం:— మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఆరోగ్యం బాగుండదు.
★ వృషభం:— విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.
★ మిథునం:— మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.
★ కర్కాటకం:— వ్యాపారంలో నూతనావకాశాలు అభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి.
★ సింహం:— ఆర్థిక వ్యవహారాల్లో మెరుగు మాటాలు తగవు. దైవకార్యాలు నె

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ

మూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము, నెల్లూరు వర్కిలు నెల్లూరు. టెలిఫోను నంబరు 1085

టెండరు నోటీసు నెం. 6/73-74 తేది 14—5—74

కీలు వేసిన టెండర్లు ఓపెన్ కాంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదారులు మరియు భవనములశాఖ నెల్లూరువర్కిలు మూపరింటెండింగు ఇంజనీరువారిచే ఈ క్రింద పేర్కొనబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిష్టరు అయిన కంట్రాక్టర్లనుండి తేది 29—6—74 మధ్యాహ్నము 3 గంటలవరకు (బి. యస్. టి.) నెల్లూరులో కార్యాలయము పని తీసికొనబడును. టెండర్లు అదే రోజు 3—30 గంటలకు మధ్యాహ్నము మూపరింటెండింగు ఇంజనీరువారిచేగాని, వారిద్వారా అధికారము పొందినవారిచేగాని తెరవబడును.

టెండరు షెడ్యూలు కోరువారు తాము సివిలు పనులకు సరియగు క్లాసులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనులశాఖలో రిజిష్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

క్రమ నెం.	పని యొక్క పేరు	సివిల్ సంబంధించిన స్ట్రక్చరల్ ఇంజనీరి	టెండరు షెడ్యూలు అమ్మే తేది	ధరావతు సొమ్ము	పని పూర్తి చేయు కాలము	టెండరు షెడ్యూలు అమ్మే తేదీకి కంట్రాక్టరు లైసెన్సు
		రు. పై.	రూ.			
1.	పాదిలి— మార్కాపూరు రోడ్డు కి. మీ. 20.00 నుండి 25.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఒంగోలు 72.10	2800	9 నెలలు	1 నుండి 3	
2.	పాదిలి— మార్కాపూరు రోడ్డు కి. మీ 25.00 నుండి 30.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఒంగోలు 72.10	2800	9 నెలలు	1 నుండి 3	
3.	కందుకూరు— పామూరు రోడ్డు కి. మీ 21.00 నుండి 24.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఒంగోలు 72.10	2000	9 నెలలు	1 నుండి 3	
4.	జొన్నవారిపేట — తోకపల్లి రోడ్డు కి. మీ 16.00 నుండి 43.60 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఒంగోలు 72.10	5000	12 నెలలు	1 నుండి 3	
5.	దొర్నాల — శ్రీశైలం రోడ్డు కి. మీ 0.00 నుండి 40.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	ఒంగోలు 72.10	6000	12 నెలలు	1 నుండి 3	
6.	నాయుడుపేట— రాపూరు రోడ్డు కి. మీ 40.80 వద్ద కాంక్రీటు పార్శ్వంలో కాజువే నిర్మించుట.	నెల్లూరు 72.10	2100	6 నెలలు	1 నుండి 3	
7.	నాయుడుపేట— రాపూరు రోడ్డు కి. మీ 40.80 వద్ద కాన్—వెంటెడ్ పార్శ్వములో కాజువే నిర్మించుట.	నెల్లూరు 72.10	2100	6 నెలలు	1 నుండి 3	
8.	పలమనేరు— కృష్ణగిరి రోడ్డు కి. మీ 0.00 నుండి 7.00వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	చిత్తూరు 72.10	3200	12 నెలలు	1 నుండి 3	
9	పలమనేరు — కృష్ణగిరి రోడ్డు కి. మీ 7.00 నుండి 17.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	చిత్తూరు 72.10	3600	12 నెలలు	1 నుండి 3	
10	పలమనేరు — కృష్ణగిరి రోడ్డు కి మీ 55.00 నుండి 63.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	చిత్తూరు 72.10	3300	12 నెలలు	1 నుండి 3	
11.	పలమనేరు — కృష్ణగిరి రోడ్డు కి. మీ 63.00 నుండి 70.80 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	చిత్తూరు 72.10	2900	12 నెలలు	1 నుండి 3	
12.	దర్శి— అద్దంకి రోడ్డు కి. మీ. 2.40 నుండి 10.40 వరకు ప్రత్యేక మరమ్మత్తు చేయుట.	ఒంగోలు 72.10	2700	9 నెలలు	1 నుండి 3	
13.	అరుకొన్నం— రేణిగుంట కడపరోడ్డు కి.మీ 78.00 నుండి 84.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	తిరుపతి 72.10	3000	9 నెలలు	1 నుండి 3	

టెండరు షెడ్యూలుకొరకు మూపరింటెండింగు ఇంజనీరు (రహదారులు— భవనములు) వర్కిలు, నెల్లూరు వారికి 15—6—74 తేది సాయంత్రం 5 గంటలలోగా చేరునట్లు దరఖాస్తుల పంపవలయును. దరఖాస్తులతో టెండరు షెడ్యూల్. ఖరీదు నాల్గవకాలములో సూచించిన విధముగా ఆ పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారుల —భవనములు) డివిజనువారి ఖాతాకి "882 పి. డబ్ల్యు. 3 అదర్ రెమిటెన్సెస్" పద్దునకు ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైనా జమచేసిన చలానా జతచేసి పంపవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులయందును వాపస యివ్వబడదు.

పైన ఉదహరించిన ప్రకారము ప్రథమ ధరావతు సొమ్ము సదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు— భవనములు) డివిజను వారి ఖాతాకి "843 సివిల్ డిపాజిట్స్ రెవిన్యూ డిపాజిట్సు"కు చెల్లించిన చలానాలు సదరు టెండరుతో జతపర్చవలయును. అట్లు ప్రథమ ధరావతు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచబడని టెండర్లు పరిగణింపబడవు.

టెండర్ షెడ్యూలులు తేది 20—6—74 నుండి 25—6—74 వరకు పైన ఉదహరించిన పనులకు మూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి ఆఫీసు పనివేళలు కాలపరిమితులలో పొందవలయును. పోస్టుద్వారా టెండరు షెడ్యూలులు పంపబడవు. టెండర్ షెడ్యూలు మూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము వద్దకు వచ్చి స్వయముగా తీసికొనవలయును.

సదర మూపరింటెండింగు ఇంజనీరువారు ఏ టెండరునైనను, లేదా మొత్తము టెండర్లనైనను, ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కల్గియున్నారు.

(సం) సయ్యద్ షాదోషా మొహియుద్దీన్,
మూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ,
నెల్లూరు వర్కిలు, నెల్లూరు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

భారత ప్రభుత్వము

డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

6 వ ఫ్లోర్, శాస్త్రి భవన్, 35, హడోస్ రోడ్, మద్రాసు—6.

టెండరు నోటీసు

No. CED/CNE/38 of 74—75 Dt. 27-5-1974

శ్రీహరికోట రేంజి, శ్రీహరికోట, (వయా సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్)నందు ఈ క్రింది పనులు చేయుటకు, సదరు పనులకు సమానమైన మరియు పరిమాణము గల పనులు చేసియున్న అనుభవము గలిగిన కంట్రాక్టర్ల నుండి ఇండియా ప్రెసిడెంట్ తరపున సీలువేసిన టెండర్లు దాఖలు చేయ కోరబడుచున్నవి.

పనుల నెం.	పని వివరము	సుమారు విలువ	ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్	టెండర్లు డాకుమెంటు విలువ
		రు.	రు.	రూ.
1.	శ్రీహరికోట ద్వీపములో STEX ప్రాంతమునందు 232 ఘన మీటర్ల హోవర్‌హెడ్ ట్యాంకు నిర్మించుట.	2,38,000	5950	15+ ఎస్. టి.

పనులు మరియు టెండరు డాకుమెంట్లు పొందగోరువారు వానిని దిగువ సంతకము దారు ఆఫీసు నుండియు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, (శ్రీహరికోట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి మందిరము తేది 4—6—74 నుండి, 29—6—1974 వరకు పని దినములలో ఉదయం 10 గంటల నుండి సా. 4 గంటల మధ్య సదరు ఫారము ఖరీదు క్రింద పైన తెలుపబడిన మొత్తమును చెల్లించి పొందవచ్చును. టెండరును పై తరహా మరియు పరిమాణము గల్గిన పనులు చేయుటకు తమవద్ద టెక్నికల్ మరియు ఆర్థికపరమైన సౌకర్యములు కలవని రుజువు పర్చు దాఖలాలు టెండరు పత్రములకై నంపు దరఖాస్తులో జతపర్చి పంపవలెను.

టెండర్లను కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ డిపార్టుమెంట ఆఫ్ స్పేస్, 6 వ ఫ్లోర్, శాస్త్రి భవన్ 35, హడోస్ రోడ్, మద్రాసు—600006 వారిచేత 1—7—74 తేది మ. 2—30 గంటల వరకు అందుకొనబడును అటుపైన వారిచేత అదే దినము సా. 3 గంటలకు వారి ఆఫీసులో ఆ సమయమునందు హాజరైన టెండరర్లు లేక వారి ప్రతినిధులు యెదుట తెరువబడును.

టెండరు డాకుమెంట్లలో తెలుపబడిన ప్రకారము ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము టెండరులో కూడా దాఖలు చేయవలెను. ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ముతో కూడా పంపని టెండర్లు నిరాకరింపబడును.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషన్ నెం. I

షెడ్యూలు కులములు మరియు షెడ్యూల్డు తెగలవారికి ప్రీ—ఎగ్జామినేషన్ ట్రెయినింగ్ కోర్సు

ప్రైమరీ కల్చరల్ రిసర్చి అండ్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, బషీర్‌బాగ్, హైదరాబాద్—ఏ.పి.—29

ఆదిమవాసుల సంక్షేమశాఖ

యు. పి. ఎస్. సి. మరియు ఏ. పి. పి. ఎస్. సి. (ఐ. ఏ. ఎస్., ఐ. పి. ఎస్., ఐ. ఎఫ్. ఎస్. వగైరా మినహా) లచే నడుపబడు పోటీపరీక్షలకు హాజరు కాగోరు షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, నోమాడిక్ తెగలు, సెమీ— నోమాడిక్ తెగలు మరియు డీ నోటిఫైడ్ ట్రైబ్ అభ్యర్థులు ప్రీ— ఎగ్జామినేషన్ ట్రెయినింగ్ సెంటరునందు శిక్షణ పొందుటకు తమ దరఖాస్తులు పంపుకొన కోరబడు చున్నారు. ఈ సెంటరు నందు ఏ. పి. పి. ఎస్. సి. నర్సీసుల (గ్రూప్— మరియు (గ్రూప్ II అకుమన్నా యు. పి. ఎస్, పి. చే నడుపబడు అసిస్టెంట్ గ్రేడ్ పరీక్షలకున్న ఏ. పి. పి. ఎస్. సి. కి చెందిన (గ్రూప్ III మరియు IV సర్వీసులకున్నూ, యు. పి. ఎస్. పి. గుమాస్తా స్థాయి పరీక్షలకు మరియు స్టెనోగ్రాఫర పరీక్షలకు మరియు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్, వారిచే నడుపబడు టైపురైటింగు మరియు షార్టుహాండు పరీక్షలకు శిక్షణ యేర్పాటు చేయును. ఈ కేంద్రము స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా, లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వగైరా వివిధ వర్గములకు చెందిన ఉద్యోగములకు చెందిన నాన్— సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరుగాదలచిన అభ్యర్థులకు కూడా శిక్షణ ఏర్పాటు చేయును.

ఈ సెంటరునందు బోధింపబడు వివిధ రకములైన కోర్సులకు విధింపబడిన అర్హతల వివరములు:

యూనిట్—I

1. ఏ. పి. పి. ఎస్.సి.కి సంబంధించిన (గ్రూప్—I,II సర్వీసులు మరియు యు. పి. ఎస్. సి యొక్క అసిస్టెంటు (గ్రేడ్ పరీక్షలు. — గుర్తింపబడిన యూనివర్శిటీకి చెందిన బి. ఏ., లేక బి. ఎస్‌సి., బి. కాం. పరీక్షలు.

యూనిట్—II

2. యు. పి. ఎస్. సి. స్టెనోగ్రాఫరు పరీక్ష మరియు డిపార్టుమెంట్సు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారి టైపురైటింగు మరియు షార్టుహాండు పరీక్షలు. — ఏ యూనివర్శిటీకి లేక బోర్డునకు సంబంధించిన మెట్రిక్యులేషన్, ఎస్.ఎస్.సి. లేక ఎస్.ఎస్.ఎల్.సి. లేక హెచ్. ఎస్.సి. పరీక్షయందు ఉత్తీర్ణత లేక యిందుకు సమానముగా ప్రభుత్వముచే గుర్తింపబడిన పరీక్షయందు ఉత్తీర్ణత.

యూనిట్—III

3. ఏ. ఎస్.సి. యొక్క (గ్రూప్ III, IV సర్వీసులు మరియు యు. పి. ఎస్. సి. గుమాస్తా స్థాయి పరీక్షలు మరియు యిట్టి యితర పరీక్షలు. — ఏ యూనివర్శిటీ లేక బోర్డునకు సంబంధించిన పి.యు.సి. లేక ఇంటర్మీడియట్ లేక అందుకు సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణత.

పైన తెలుపబడిన కోర్సులందు ప్రవేశము పొందుటకు సాధారణముగా వయోపరిమితులు 18 నుండి 28 యేండ్ల వరకు మారగలదు. షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిమరొక అయిదుయేండ్లవరకు పెంచబడును.

అభ్యర్థుల యెన్నిక, ఆ సెంటర్‌కు చెందిన బోర్డు ఆఫ్ డైరెక్టర్లచేత, పూర్తిగా మెరిట్ ప్రాతిపదికపై జరుపబడును. ఈ సెంటర్ యొక్క యూనిట్ I నందు ప్రవేశము పొందగోరు దరఖాస్తుదారులు, హైదరాబాద్‌నందు ఒక నిర్ణీత తేదీనాడు సెంటర్‌చే నడుపబడు వ్రాత పరీక్షలు మరియు ఇంటర్వ్యూలకు హాజరగుటకు తయారుగా వుండవలెను. వ్రాత పరీక్ష జనరల్ ఇంగ్లీషు, జనరల్ నాలెడ్జి మరియు లిఖిత్ మెటిక్‌నందు జరుపబడును. వ్రాత పరీక్షలకు అభ్యర్థులు పిలువబడిన యెడల వారికి రైల్/ బస్ చార్జీలు మాత్రము రాత పోకలకు చెల్లించబడును.

ఎన్నుకొనబడిన అభ్యర్థులు, తాము యెన్నుకొనబడినట్లు పిలుపు అందిన తేదీ లగాయతు ఒక వారములోగా వచ్చి యీ ఇన్‌స్టిట్యూషన్ నందు చేరవలెను.

శిక్షణ పొందు వారందరు హైదరాబాదులో యీ సెంటర్‌కు సంబంధించిన హాస్టల్ నందు నివసింపవలెను. ఒక్కొక్క (ట్రెయినీకి, స్టయిఫెండు క్రింద రు. 60/— మరియు చిల్లర ఖర్చుల క్రింద రు. 5/— శిక్షణ కాలములో బోర్డింగు ఖర్చులు భరించుటకై యివ్వబడును. ఈ సెంటర్ వారు నివాస వసతి యేర్పాటు చేసెదరు.

నిర్ణీత ఫారములో దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ 15 జూలై 1974. దరఖాస్తులు, వానికి సంబంధించిన ఎన్‌క్లోజర్లతో దాఖలు చేసికొనునప్పుడు తగినంత పోస్టేజి స్టాంపులు అంటించబడునట్లు తగిన శ్రద్ధ వహించవలెను. దరఖాస్తు ఫారము మరియు ఇన్‌ఫర్మేషన్ కరపత్రము పొందగోరువారు, ప్రిన్సిపాల్, (ప్రీ— ఎగ్జామినేషన్ ట్రెయినింగ్ సెంటర్, రోడ్ నెం. 1, బంజారా హిల్సు, హైదరాబాద్— 500034 వారికి అభ్యర్థన పంపి పొందవచ్చును. ఈ అభ్యర్థనతో కూడా స్వంత అడ్రసుగల 10" × 5" పరిమాణము గల కవరును 0—60 పైసలు పోస్టేజి అంటించి, పంపవలెను. తేదీ 5 జూలై 1974 తరువాత దాఖలైన అభ్యర్థనలు గుర్తింపబడవు.

గడువుతేదీ అనగా తేది 15—7—74 తరువాత దాఖలగు దరఖాస్తులు గుర్తింపబడవు.

(ట్రైబల్ కల్చరల్ రీసర్చి అండ్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్. — డి. ఆర్. (పసాద్, డైరెక్టర్.

మిషనరీ

మావద్ద 2½" నుండి 30" వరకు ప్రిసెషన్ లేతులు మరియు యితరవర్క్ షాపు యంత్ర సామగ్రి సంసిద్ధముగానున్న స్టాకుమండి లభించును. ఏడు యేండ్ల వరకు వాయిదా పద్ధతులపై చెల్లించే వసతి కూడా యేర్పాటు చేయ బడును. వివరములకు సంప్రదించండి. హిందూస్థాన్ మెషిన్ (టూల్స్, 286 లింగిచెట్టి వీధి, మద్రాసు—600001, 204, పెట్టు పాళెయం రోడ్, కోయంబత్తూరు—2, డి—1, యూనిటీ బిల్డింగ్, బెంగుళూరు—2.

దేవరకొండ పంచాయతి

టెండరు ప్రకటన

ప్రభుత్వ బాలుర మరియు బాలికల వసతి గృహము దేవరకొండకు (210) మంది బాలబాలికలకు దాదాపు నెల ఒక్కింటికి రూ. 8000 విలువగల నిత్యావసర ఆహార సరుకులను కూరగాయలను, వంట చెరుకును మరియు ఇతర అవసర సరుకులను సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు ఇందు మూలముగా కోరబడుచున్నవి. ఇట్టి టెండర్లు తేది 7—6—1974 సాయంత్రము 3 గంటల వరకు తీసుకొనబడి అదే రోజు సాయంత్రము 4.30 గంటలకు పంచాయితీ సమితి కార్యాలయములో ఈ క్రింద సంతకము చేసినవారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని అట్టి సమయములో గల టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

టెండరు షెడ్యూల్సు మరియు ఇతర నిబంధనలు ప్రభుత్వ కార్యాలయములు పనివేళలలో రూ. 10 (పది మాత్రమే) చెల్లించి పంచాయితీ సమితి కార్యాలయము నుండి తేది 6.6.1974 సా.5.00 గంటల లోగా పొందవచ్చును.

మండలాభివృద్ధికారి,
పంచాయితీసమితి కార్యాలయము,
దేవరకొండ. నల్గొండజిల్లా.

ప్రకటన

శ్రీ వేంకటేశ్వర బి. నాగిరెడ్డి ఆంగ్ల ఆంధ్ర పాఠశాల తిరుమల — చిత్తూరు జిల్లా.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారిచే రిజిస్ట్రేజు చేయబడి, రిజిస్టరు కాబడియున్న పాఠశాల, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి సాన్నిధ్యంలో శ్రీ తరిగొండ వేంకమాంబ తోటలో నెలకొల్పబడి, మూడు సంవత్సరములనుండి ప్రక్రమముగా నడుచు చున్నది. భక్తుని వసతి గృహముకూడా ప్రారంభింపబడు చున్నది. ఇంగ్లీషు మీడియంలో ఎల్. కె. జి. నుంచి 3వ తరగతి వరకు, తెలుగు మీడియములో 1 నుండి 5 తరగతులవరకు ప్రవేశములు జరుగుచున్నవి. పెంపులు అనంతరము, పాఠశాల 12—6—74 న తెరువబడును. వివరములకు ప్రాస్పెక్టసు వెల 3 రూ. తిరుమల కొండ మీద, తమ పేర భవనములు, కట్టడములు నిర్మింపదలచుకున్న ధర్మదాతలు, స్థల నిర్ణయమునకు కూడా మాతో సంప్రతించవచ్చును. పాఠశాలకు కూడా ధారాళముగా విరాళములు స్వీకరించబడును.

ఎస్. కృష్ణారెడ్డి (గోపీకృష్ణ),
ఎం. ఏ, బి. ఇ డి. ప్రిన్సిపాల్.

శాంతి ప్రయోజనాలకే అణుశక్తివినియోగం: రక్షణ మంత్రి పునరుద్ఘాటన

బొంబాయి, జూన్ 3 : భారత్ ఇటీవల జరిపిన అణుశక్తి పరీక్ష శాంతియుత ప్రయోజనాలకు, నిర్మాణాత్మక కార్యక్రమాలకు సంబంధించినదని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం పునరుద్ఘాటించారు.

శివాజి త్రిశత జయంత్యుత్సవ సందర్భంలో నిన్న శివాజీపార్కులో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞాన రంగంలో మనదేశం బాగా పురోగమించినదని ప్రజల జీవన పరిస్థితులను మెరుగు పరచడానికి దీన్ని సద్వినియోగ పరుచుకొనాలని చెప్పారు.

భారత్ జరిపిన అణుశక్తి పరీక్ష అనేక మందిని ఆశ్చర్యపరచిందని, కొందరు విమర్శించారని, వాటిని మనం పట్టించుకోరాదనీ ఆయన అన్నారు.

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి: వివరములకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, (సెకండ్ ఫ్లోర్) 3/186, మవుంట్‌రోడ్, మద్రాసు-600002.

ఆంధ్రా యూనివర్శిటి — నోటిఫికేషన్

ఈ ఆఫీసు నోటిఫికేషన్ నెం. B-II-Sup-59129—73 dt23-5-74వ సవరిస్తూ యిందుమూలముగా తెలియపర్చడమేమనగా బి. ఏ. [న్యూస్కీము] డిగ్రీ మూడవ సంవత్సరాంతమున పార్టు III సోషియాలజీ[మెయిన్], పేపరు IV మరియు V పరీక్షలు లోగడ ప్రకటించిన జూన్ 3 మరియు 4 తేదీలకు బదులు ఈ క్రింద తెలిపిన తేదీలలో నిర్వహించబడును.

సోషియాలజి పేపరు IV	సోమవారం, 10—6—74, ఉ. 8 గం. నుండి 11 గం.వరకు.
సోషియాలజి పేపరు V	మంగళవారం 11—6—74, ఉ. 8 గం. నుండి 11 గం.వరకు

యూనివర్శిటీ ఆఫీసు వాల్తేరు, తేది 28-5-74. — పి. హెచ్. శ్రీరామమూర్తి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్.

Endt. No. B VII-Sup-42644-74/28th May 1974

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

రామగుండం థెర్మల్ స్కీము, రామగుండం.

టెండరు నోటీసు నెం. 1/1974-75

వివిధ ఇండస్ట్రియల్ కెమికల్స్, ఎలెక్ట్రికల్ కన్సూమబుల్ మెటీరియల్స్, ఇతర మెటీరియల్స్ సరఫరా చేయుటకు ట్రిప్లికేటులో సీలువేసిన టెండర్లు మూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ టి ఎస్, రామగుండం, కరీంనగర్‌జిల్లా (ఆంధ్రప్రదేశ్)వారి చిరునామా గల ఈ ఆఫీసుకు 18—6—1974 మ. 3 గంటలలోగా అందునట్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 4 గంటల వరకు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో హాజరయిన టెండరర్లు లేక వారి గుర్తింపబడిన ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

ఈ క్రింద తెలియపరచిన షెడ్యూలుఫారంఖరీదును చీఫ్ అకౌంటెంట్, ఆర్.టి.ఎస్, రామగుండం వారి పేరున స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్, రామగుండం బ్రాంచి పైన తీసుకున్న సాధారణ డిమాండు డ్రాఫ్టును దాఖలుచేసి తేది 1—6—1974 నుండి 15—6—74 వరకు స్పెసిఫికేషన్ కాపీలను మూపరింటెండెంట్ ఇంజనీర్, ఆర్ టి ఎస్, రామగుండంవారి ఆఫీసులో పొందవచ్చును. ఎట్టి పరిస్థితిలోనూ స్పెసిఫికేషన్ల ఖరీదు తిరిగి ఇవ్వబడదు. డిమాండు డ్రాఫ్టు రూపంలో తప్ప మరి ఏ విధంగాను స్పెసిఫికేషన్ల ఖరీదు అంగీకరించబడదు. ఏ కారణము చెప్పనవసరము లేకుండానే ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లను నిరాకరించేందుకు లేక స్పెసిఫికేషన్‌లలో తెలియపరచిన పరిమాణమును పెంచేందుకు లేక తగ్గించేందుకు గల హక్కును ఈ డిపార్టుమెంటు రిజర్వు చేసుకొనియున్నది. మరియు ఈ డిపార్టుమెంటు నిర్ణయమే చివరిదియై ఉండును. స్పెసిఫికేషనులు కొన్నవారు మాత్రమే టెండర్లు పంపవలెను. తంతి ద్వారా వచ్చే ఆఫర్లు అంగీకరించరు. పొమ్మలో టెండరు స్పెసిఫికేషనులు పంపినప్పుడు అవి చేరకపోయినను లేక ఆలస్యంగా చేరినను లేక వాటికి ఎట్టి నష్టము సంభవించిననూ ఈ డిపార్టుమెంటుకు బాధ్యత ఉండదు.

వ.నెం.	సామగ్రి వివరములు	స్పెసిఫికేషన్ నెంబరు	స్పెసిఫికేషన్ ఖరీదు
			రూ.పై.
I.	ఇండస్ట్రియల్ కెమికల్స్ :— పటిక, బ్లీచింగ్‌పౌడరు, సోడియం సల్ఫయిట్, క్లోరిన్ గ్యాస్, డైసోడియం ఫాస్ఫేట్, ట్రై సోడియం పాస్ఫేటు, హార్పాలిన్ 98 శాతం, హైడ్రోజిన్ 98 శాతం, సోడియం బైక్రోమేట్, హైడ్రేటెడ్ లైమ్, ఫెర్రస్‌సల్ఫేటు, సోడియం అలూమినేట్, కాల్గాన్ (సోడియం హెక్సామేటాఫాస్ఫేట్) హైడ్రోజన్ హైడ్రైడ్ 80 శాతం, ఆల్బక్ గ్లూబర్ సాల్ట్, వాషింగ్ సోడా.	SE/Rgm/JEP/ P.I/74-75	10.30
II.	ఎలెక్ట్రికల్ కన్సూమబుల్స్:— ఎం. వి. లాంప్స్, — ఎం.వి. అండ్ ఫ్లూరసెంట్ లాంపులకు, సాక్స్ స్టార్టర్లు, లాంపు హోల్డర్లు, ప్యూజు వైర్లు, ప్యూజు యూనిట్లు, హెడ్ ఆర్ సి ప్యూజులు, ఇన్సులేషన్ టేపు, టార్చి సెల్సు వగైరాలు.	SE/Rdm/JEP/ P2/74—75	10.30
III.	పి.వి.సి కేబుల్స్, కంట్రోలు అండ్ పవర్ కేబుల్స్, కంప్రెషన్ టైపు లగ్స్ వగైరా.	SE/Rdm/JEP/ P3/74—75	10.30
IV.	కాపర్ కేబుల్స్ వగైరాలు.	SE/RTS/JEP/ P4/74—75	10.30
V.	వైర్లు	SE/Rdm/JEP/ P5/74—75	10.30
VI.	బూజర్ ఎనామెల్డ్ కాపర్ వైర్లు, ఎంపైర్ స్లిప్స్ వగైరా.	SE/Rdm/JEP/ P6/74—75	10.30
VII.	లాస్టెక్స్ లాగింగ్ పేపర్	SE/Rdm/JEP/ P7/74—75	10.30
VIII.	వాలన్ పేస్ట్	SE/Rdm/JEP/ P8/74—75	10.30
IX.	పొడి బార్సు	SE/Rdm/JEP/ P9/74—75	10.30
X.	హైడ్రాల్	SE/Rdm/JEP/ P10/74—75	10.30

సం: 24 — మూపరింటెండింగు ఇంజనీరు.
(గ్రామ్: (RAMA SAKTHI — ఆర్ టి ఎస్, రామగుండం.

గుడివాడ మునిసిపాలిటి

టెండరు నోటీసు

వాటరు వర్కైనను కావలసిన జి. ఐ. పైపులు మరియు స్పెషల్సు సరఫరా చేయుటకుగాను సీలువేసిన టెండర్లు గుడివాడ మునిసిపాలిటీ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారికి గాని వారి అనుమతి పొందిన వారు గాని 18—6—74వ తేదీ సాయంత్రము 4 గంటల వరకు మునిసిపల్ ఆఫీసులో తీసుకొనబడును. టెండరుదారు ఒక్కక్కరు టెండరు ఫారము క్రింద రూ. 4—16లు 12—6—74వ తేదీ లోపల మునిసిపల్ ఖజానాలో చెల్లించవలయును. సదరు సొమ్ము తిరిగి యివ్వబడదు. సదరు రుసుము చెల్లించిన వారికి 10—6—74 నుండి 15—6—74 వరకు టెండరు ఫారములు జారీ చేయబడును. మిగిలిన వివరములు ఆఫీసు పని చేయు వేళలలో మునిసిపల్ ఇంజనీరుగారి వద్దనుండి పొందవచ్చును. సదరు పనికి డిపాజిట్టు రూ 150లు చెల్లించి టెండరుకు జతపరచవలయును. సదరు టెండర్లు అదే రోజున గం. 4—15 లకు హాజరు అయిన టెండరుదార్ల సమక్షమున కమిషనరుగారు కాని వారిచే అనుమతి పొందిన వారిచేగాని తెరువబడును.

(సం.) పి. నాగేశ్వరరావు,
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు
గుడివాడ మునిసిపాలిటీ

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి

నోటిఫికేషన్

1975 మరియు 1976 ఎస్. ఎస్. సి. ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కోర్సుల పరీక్షలకు సంబంధించిన శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీవారిచే ముద్రించి, మరియు పబ్లిష్ చేయబడు పాఠ్య పుస్తకములు తేది 25-6-1974 నుండి పాఠశాలలు, మరియు కాలేజీల ప్రధానాధికారులకు, స్టూడెంట్సు కోఆపరేటివ్ స్టోర్సు మరియు రిజిస్టర్డు బుక్ సెల్లర్సుకు విక్రయమునకు లభించును. ఇందుకు సంబంధించిన ఆర్డరు ఫారములు, మరియు యితర వివరములు పొందగోరువారు వానిని యీ క్రింది సంతకముదారునుండి 40 పైసలపోస్టేజి స్టాంపులు స్వంత అడ్రసుకు గల,(23 సెం.మీ. × 10 సెం.మీ. సైజు) కవరు జత పర్చిన అభ్యర్థనపంపి పొందవచ్చును.

తిరుపతి. తేది 28-5-74 — ఎం. వీ. రామకృష్ణన్, రిజిస్ట్రారు.

జమ్మలమడుగు గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

జమ్మలమడుగు గ్రామ పంచాయితి ఆఫీసుకు 3 సీలింగు ఫ్యానులు సప్లైచేసి బిగించుటకు గాను టెండర్లు 12-6-74 తేది సాయంత్రము 3—00 గంటలకు పంచాయితీ ఆఫీసువద్ద శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే తీసుకొనబడును. అదేదినము సాయంత్రము 3—30 గంటలకు హాజరైన టెండరు దార్ల సమక్షమున తెరువ బడును. సీలింగు ఫ్యానులు సప్లైచేయువారు ఏకంపెనీది ఏ కొలతలో ఎంతకు సప్లై చేయునది తెలుపుకోవలెను. ప్రతి టెండరుకు రు. 25/లు డిపాజిట్టు చెల్లించవలెను. ఇతర విషయములు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకోవచ్చును.

జమ్మలమడుగు. తేది 30.5.74 — జి. సాంబశివయ్య శెట్టి, కార్యనిర్వహణాధికారి.

హైదరాబాద్ ప్రభుత్వము

నోటిఫికేషన్

1974 జూలై / ఆగస్టు నెలలలోపల పారంభింపబడు యీ క్రింద వివరింపబడిన డిగ్రీ కోర్సులలో కాలేజీ

తమిళనాడు స్వతంత్రపార్టీ సూచన

మద్రాసు, జూన్ 3: స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు లేదా మరికొన్ని పార్టీలలో విలీనానికి తమిళనాడు స్వతంత్ర పార్టీ తన వ్యతిరేకతను ప్రకటించింది. అయితే కనీస కార్యక్రమం ప్రాతిపదిక పై రాజకీయ పార్టీల సమాఖ్య (ఫెడరేషన్) ఏర్పాటును అంగీకరిస్తూ రాష్ట్ర పార్టీ సర్వసభ్య సమావేశంలో తీర్మానం జరిగింది.

ఖమ్మంలో ఆమరణ నిరాహార దీక్ష

ఖమ్మం, జూన్ 3: ఆరోగ్యశాఖకు చెందిన క్షిక్షీరసాగర్, శ్రీ ఎస్. బిక్షాలు నిన్న సాయంత్రం అయిదు గంటల నుండి బేల్లా ఆరోగ్య శాఖ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. బేసిక్ హెల్త్ వర్కర్లని పనివారిని భారీఎత్తున రిట్రెంచ్ చేయడానికి నిరసనగా లూ చర్య తీసుకున్నారు.



ఆంధ్రప్రదేశ్, వేలూరు, మద్రాసు ప్రజల విలువ వమనరించి రాక!

కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ

వైద్య వాచస్పతిని

ఈ క్రింది కేంద్రములలో సంప్రదించండి.

ఖమ్మం: జూన్ 4: ఉ. 7.30 నుండి సా. 5. శేమ్మహల్, (మైసరుకేప్) బస్ స్టాండు సమీపము, పోన్: 466.

వేలూరు: జూన్ 5: ఉ.7.30 నుండి సా. 5గం. హోటల్ మధులత., ప్రభుత్వహాస్పిటల్ వీధి, పోన్ : 678.

కాకినాడ: జూన్ 6: ఉ. 7.30 నుండి సా. 6 గం. ఉడిపి లాడ్జి, తిలక్‌వీధి పోన్: 368.

తణుకు: జూన్ 7: ఉ.7.30 నుండి సా.6గం. టి.బి.(ట్రావెలర్స్ బంగళా), పాయకరావుపేట

విశాఖపట్టం: జూన్ 8: ఉ. 7.30 నుండి మ. 1గం. సా. 4నుండి రాత్రి 7.30 గం.

జూన్.9 ఉ. 7.30 నుండి మ.1.00 హోటల్ వూటి, దాబాగార్డెన్స్,పోన్:3175.

రాజమండ్రి: జూన్ 10: ఉ. 7.30 నుండి సా. 6గం. హోటల్అప్పర, పోన్: 827.

భీమవరం: జూన్ 11: ఉ. 7.30 నుండి సా. 6 గం. శంకర్‌కేప్, తాలూకాఆఫీసు రోడ్, పోన్ : 418.

విజయవాడ: జూన్ 12: ఉ. 7.30 నుండి మ. 1.00గం. సా. 4 నుండి రాత్రి, 7.30 గం. లు వెల్‌కమ్‌హోటల్, సుమతిబిల్డింగ్,గాంధీనగర్ పోన్: 72386,

తెనాలి: జూన్ 13: ఉ. 7.30 నుండి సా. 6 గం. లు. రత్నం లాడ్జింగ్. గాంధీచౌక్ సమీపం, పోన్ : 286.

గుంటూరు: జూన్ 14: ఉ. 7.30 నుండి సా. 6 గం. లు. ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్, పోన్ : 21881.

ఒంగోలు: జూన్ 15: ఉ.7.30నుండి సా.5గం. హోటల్‌అభిలాష్,జి.టి.రోడ్,పోన్: 171.

నెల్లూరు: జూన్ 16: ఉ. 7.30 నుండి సా. 5గం. శ్రీ కోమల లాడ్జి,జొన్నలగడ్డవారివీధి, ట్రంక్‌రోడ్, పోన్ : 376.

తిరుపతి: జూన్ 17: ఉ. 7.30 నుండి సా. 5 గం. బాలాజి లాడ్జి, పోన్:304.

మదనపల్లి: జూన్ 18: ఉ. 7.30నుండి సా.5గం. జ్యోతి లాడ్జి, సిటి.ఎం.రోడ్,పోన్:80.

అనంతపూరు: జూన్ 19: ఉ. 7.30 నుండి సా. 5 గం. హోటల్ ఆరామ్, బోర్డింగ్‌ఆండ్ లాడ్జింగ్, న్యూటవున్, పోన్ : 218.

కర్నూలు: జూన్ 20: ఉ. 7.30 నుండి సా. 6 గం. ఉడ్‌లాండ్స్ హోటల్,పోన్:220

నంద్యాల: జూన్ 21. ఉ. 7.30 నుండి సా. 6 గం. హోటల్ శోభా. పోన్: 210

కడప: జూన్ 22:ఉ.7.30నుండిసా.5గం.హోటల్ ప్రతాప్, రైల్వేస్టేషన్‌రోడ్‌పోన్:711.

చిత్తూరు: జూన్ 23: ఉ. 7.30 నుండి సా. 6 గం. ఎం. ఎస్. ఆర్. లాడ్జి హైరోడ్, పోన్ : 492.

వేలూరు: జూన్ 24: ఉ.7.30 నుండి సా. 5. మజిస్‌మాన్షన్, గాంధీరోడ్,పోన్:1103.

మద్రాసు: జూన్ 25 & 26. ఉ. 7.30 నుండి మ 1 గం. సా. 4 గం. నుండి రాత్రి 7.30గం.ఉడ్‌లాండ్స్‌హోటల్,ఎడ్వర్డ్‌యెలియట్స్‌రోడ్,మైలాపూరు,పోన్:83111.

ప్రతి నిముషము ఆలస్యంగాకుండా వీరు విమానంలో ప్రయాణం చేయుదురు.

పై కార్యక్రమాన్ని గుర్తించుకొని, వీరి నిపుణతగల వైద్య సలహా పొందండి.

* గుండె జబ్బులు * భగందరము * కీళ్లవాతము * నరముల దవుర్బల్యము * మూర్ఛ * ఉబ్బసము * జీర్ణాశయవ్యాధులు * నక్కెరవ్యాధి * మూలవ్యాధులు * విషరక్తములు * చర్మవ్యాధులు * తుంటినొప్పులు ఇతరదీర్ఘవ్యాధులకు సంప్రదించండి.

KALPA PHARMACY,
KP 12.A Navratna Chowk, Jullundur city, (Punjab)

రాజమండ్రిలో ప్రకాశం పార్కు పట్ల ఉదాసీనత: పురపాలక సంఘంపై తీవ్ర విమర్శ

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, జూన్ 3: స్థానిక ప్రకాశం పార్కు నిర్వహణ పట్ల పురపాలక సంఘం చాలా ఉదాసీనత చూపుతుండడం నిక్కచ్చిగా గర్హనీయమని ఇక ముందేనా ప్రకాశం పార్కు సక్రమ నిర్వహణకు రాజమండ్రి పురపాలక సంఘం పూనుకోవాలని ప్రకాశం పార్కులో జరిగిన ఆంధ్రకేసరి శిటంగటూరి ప్రకాశం పంతులు గారి 17వ జయంతి సభకు అధ్యక్షత వహిస్తూ ఆంధ్రకేసరి యువజన సమితి వ్యవస్థాపకులు శ్రీ హనుతగిరి శ్రీరామ నరసింహారావు విజ్ఞప్తి చేశారు.

సమితి కార్యదర్శి శ్రీ ఎం. చిరంజీవి స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు పుష్పమరాజు నాగేశ్వరరావు, కందాళం దెంకట సుబ్బారావు, మద్దూరి వాసుదేవమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

హిందూసమాజం

స్థానిక హిందూ సమాజం సర్వసభ్య సమావేశము ఇటీవల జరిగింది. ఈ క్రింది వారితో మూడవ కార్యవర్గం ఎన్నుకోబడింది.

శ్రీ వ్యాపతి రాఘవరావు అధ్యక్షులు, శ్రీ డి. సుబ్బారావు ఉపాధ్యక్షులు, శ్రీ ఎన్. సుబ్బారావు కార్యదర్శి, శ్రీ సి. ఎస్. రామచంద్రమూర్తి సహాయకార్యదర్శి, శ్రీ సత్యవోలు వరప్రసాదమూర్తి గీతా సెక్షన్ కార్యదర్శి.

దామెర్ల రామారావు ఆర్ట్ స్కూల్

ప్రఖ్యాత చిత్రకారుడు స్వర్గీయ శ్రీ దామెర్ల రామారావుపేరుతో వెలిసిన దామెర్ల రామారావు ఆర్టు స్కూలును విస్తృతం చేసి, అభివృద్ధి పరుచుటకు గాను, ఆ స్కూలుకు ఆనుకొని పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని స్కూలుకు కేటాయించాలని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఉజ్జ కాంతిరావుకు స్కూలు కమిటీ కార్యదర్శి డాక్టరు దామెర్ల వీర రాజారావు కోరారు.

మధునాపంతుల 55 వ జన్మదినోత్సవం

సుప్రసిద్ధ కవి శ్రీ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిని 1975 మార్చి నెలలో వారి 55 వ జన్మదిన సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఘనంగా సన్మానించాలని తీర్మానిస్తూ స్థానిక విజయశంకర సంగీత కళాశాలలో శ్రీ మల్లంపల్లి శరభేశ్వరశర్మ అధ్యక్షతన జరిగిన సన్మాన సన్నాహక సభలో తీర్మానించారు.

శ్రీయుతులు పోతుకూచి సూర్యనారాయణమూర్తి, వారణాసి వీరభద్రం, బుగ్గపాటియ్యశాస్త్రి, శ్రీమతి కోడూరి లీలావతి ప్రభృతులు ప్రసంగించారు.

సన్మాన కార్యక్రమం నిర్వహించడానికి శ్రీ లింగం మాకొండయ్య అధ్యకులు, శ్రీ గంధం సీతారామాంజనేయులు ఉపాధ్యక్షులు, శ్రీ నార్నికేదారేశ్వరుడు ప్రధాన కార్యదర్శిగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

మంగళగిరిలో రైతు శిక్షణ శిబిరం

మంగళగిరి, జూన్ 3: మంగళగిరి పంచాయితీ సమితి కార్యాలయములో ఈ మధ్య రైతు యువకులకు వ్యవసాయంలో శిక్షణ గరుపబడింది. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ జె. కోటేశ్వరరావు శిక్షణ శిబిరమును ప్రారంభించారు. స్త్రీలకు గూడ శిక్షణ నిర్వహింపబడినది. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పశుపోషణ, కుటీర పరిశ్రమలు సహకారము మొదలగు వానిమీద శిక్షణ ఇవ్వబడినది. బాపట్ల రైతు శిక్షణ కేంద్రపు డివ్యూటీ డైరెక్టరు ఆఫ్ అగ్రికల్చర్ శ్రీ కె. కృష్ణంరాజు, అసిస్టెంటు డైరెక్టర్సు శ్రీ ఎం. నాగేశ్వరరావు శ్రీ డి. శీతారామయ్య శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.

ప్రత్తి ఉత్పత్తిదార్ల విమర్శ

విజయవాడ, జూన్ 3: ఎరువుల ధరల పెంపుదల, సాధారణంగా అందరు రైతులకూ ప్రధానంగా ప్రత్తి ఉత్పత్తిదార్లకు నిరుత్సాహజనకంగా పరిణమించగలదని ఆంధ్రప్రదేశ్ ప్రత్తి ఉత్పత్తిదార్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ అల్లూరి వెంకటేశ్వరరావు, శ్రీ ఎం. ఇన్నయ్య, నేడు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ధరల పెరుగుదల పొడుగు పింజప్రత్తి పండించటాన్ని ఆర్థికంగా నష్టదాయకం చేస్తుందని తత్ఫలితంగా ప్రత్తి సాగుమతులు తగ్గిపోవటం విదేశీ మారక ద్రవ్యం నష్టం కావటం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

పౌరసౌకర్యాలకోసం నిరాహారదీక్షలు: ఏలూరు అభివృద్ధి మండలి సంకల్పం

ఏలూరు, జూన్ 3: ఏలూరు పట్టణంలో పౌరసౌకర్యాల కోసం వచ్చేనెల 16 నుంచి మునిసిపల్ ఆఫీసు ఎదుట రిలేనిరాహారదీక్షలను ప్రారంభించనున్నట్లు పురపాలక ప్రత్యేకాధికారి శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యంకు పట్టణ అభివృద్ధి మండలి తెలియ జేసింది. పురపాలక సంఘం పరిష్కరించవలసిన ప్రజాసమస్యలు ఇరవై యింటిని వీరు పేర్కొన్నారు.

ఈ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ పరిష్కరించబడలేదని, చర్చలు జరిగినా ఫలితం లేకున్నదనీ కూడా పేర్కొన్నారు. ఈసమస్యలను జూన్ 15 లోగా పరిష్కరించకపోతే 16 ఉదయం 8 గంటల నుంచి నిరాహారదీక్షను ప్రారంభించనున్నట్లు, అభివృద్ధి మండలి అధ్యక్షులు శ్రీ కమ్ముల సుబ్బయ్య తెలిపారు.

మేకల కబేళాకు నీటిసరఫరా ఏర్పాటు, పంపుల చెరువుల పూడికలు తీయించడం, నీటి సరఫరా యంత్రాంగంలో పురుగులురాకుండా నిరోధించడం, మురుగునీరు కృష్ణ కాలువలో కలియకుండా చూడడం, తూర్పువీధి,మురుగు కాలువ ఆక్రమణదారుల తొలగింపు,కృష్ణకాలువ పొడవున పాయఖానాల ఏర్పాటు, మలము, చెత్తా ప్రతిరోజూ కంపోస్ట్ డిపోకు చేర్చడం, పవర్‌పేట రైల్వేగేటుకు ఉత్తరాన నిర్మించిన రెండు నూయజలను లోడ్డు మట్టానికి సరిచేసి, ప్రమాదాలు జరగకుండాచూడడం, వాటర్‌వర్క్స్ ఆవరణలో 12 ఏళ్ల నుంచి వృధాగా పడిఉన్న మెటల్ వగైరాలను రోడ్డుకు వినియోగించడం మొదలైన ఇరవై కోర్కెలను వీరు తెలిపారు.

మంత్రికి వచ్చిన నూతన వస్త్రాలు వేలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 3: మంత్రికి యిచ్చినటువంటి నూతనవస్త్రాలు వేలం వేయగా వచ్చిన అయిదువందల రూపాయలు శ్రీ వెంకటేశ్వరస్వామికి జమకట్టిన సంగతి తెలియ వచ్చింది. కొద్ది రోజుల క్రితంబిలాయ్‌లో శ్రీ వెంకటేశ్వరస్వామి ఉత్సవంలో పాల్గొన్నటువంటి ఆంధ్రప్రదేశ్ జీవాదాయశాఖమంత్రి మంత్రి శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజుకు ఉత్సవ నిర్వాహకులు నూతన వస్త్రాలు బహూకరించారు. ఆయన వాటిని ఆ సభలోనే వేలంవేసి అక్కడికక్కడే వెంకటేశ్వరస్వామికి ఆ డబ్బును జమకట్టారు.

రెండువారాలక్రితం మరొక విచిత్ర సంఘటన జరిగింది. తాళ్ళపాకలో అన్నమాచార్యుల ఉత్సవాలు జరిగాయి. "తాళ్ళపాక కవులకృతులు వివిధ సాహితీ ప్రక్రియలు"అని శ్రీ వేటూరి ఆనందమూర్తి వ్రాసిన గ్రంథాన్ని మంత్రికి బహూకరించారు. ఆ పుస్తకాన్ని విప్పిచూస్తే అందులో ఒక అయిదు రూపాయల నోటు కన్పించింది. అది అందులోకి ఏలా వచ్చిందని ఆలా తీసినా అది ఎలావచ్చిందీ బయటపడలేదు. ఈ నోటు చాలా అదృష్టమయిన నోటు కనుక దాని వేలం వేస్తామని చెప్పి మంత్రి ఆనిధంగా చేశారు. వేలంలో అయిదు వందల రూపాయలు వచ్చాయి. అక్కడ దైవకార్యాలకు మంత్రి ఆ మొత్తాన్ని జమకట్టారు.

ఈమని శంకర శాస్త్రికి సన్మానం

స్వకీయ విలేఖరి

గుంటూరు, జూన్ 3: స్థానిక నాగార్జున సంస్కృతిక కేంద్రంలో ప్రసిద్ధ వీణావిద్వాంసులు పద్మశ్రీ ఈమని శంకరశాస్త్రికి "విశ్వవైణిక" బిరుద ప్రదానము చేశారు. సభకు సంస్కృతీ కేంద్ర అధ్యక్షులు శ్రీ పి. వి. జె. రాజు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ కె. ఎస్. ఆర్. ప్రసాదరావు స్వాగతం చెప్పారు. శ్రీ వి. దీక్షితులు పద్మశ్రీ శంకరశాస్త్రిని పరిచయం చేశారు. ఏలూరుపాటి ఆనంతరామయ్య సన్మానపత్రము సమర్పించి బిరుద ప్రదానము గావించారు.

శ్రీ శంకరశాస్త్రి సభికులను తమ వీణా కచేరితో మంత్రముగ్ధులను చేశారు.

శ్రీ శాస్త్రి తమ వీణా కచేరిని కళ్యాణ రాగములో ఏమని పరమదయగుదురా అను కీర్తనతో ప్రారంభించి "నూనస సంచరరే" ఎందరో మహానుభావులు రచితర కృతులను వీణకే జీవము పోసినట్లుగా ఆలాపించారు.

ఎరువుల డిపోలపై దాడులు

విజయవాడ, జూన్ 3: కృష్ణాజిల్లాలో వ్యవసాయశాఖ అధికారులు నిన్న పట్టణంలోని పెక్కు ఎరువుల డిపోలపై దాడిచేసి, రికార్డులు, రిజిష్టర్లు స్వాధీనం చేసుకున్నారు.

నిన్నటినుండి అమలులోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఎరువుల సంపీణి, విక్రయం ఉత్పత్త్వ నియంత్రణ చట్టం ప్రకారం ఈ దాడులు జరిగాయి.

గుంటూరులో పురావస్తుశాఖ మ్యూజియం

గుంటూరు, జూన్ 3: రాష్ట్ర సాంస్కృతిక సంక్షేమ, పురావస్తు శాఖామంత్రి శ్రీభట్టం శ్రీరామమూర్తి నిన్న విజయవాడ వెళ్లి అక్కడ పురావస్తుశాఖ మ్యూజియం సందర్శించారు. పురావస్తుశాఖను పటిష్టం చేయ సంకల్పించినట్టు, గుంటూరులోను, మరికొన్ని చోట్ల పురావస్తుశాఖ మ్యూజియంలు నెలకొల్పి అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

తాడేపల్లిగూడెంలో నాటకవదస్సు

తాడేపల్లిగూడెం, జూన్ 3: తెలుగు సాహితీ సమన్వయ నాటక సదస్సును యిటీవల యిక్కడ నిర్వహించింది. శ్రీ సి. ఎస్. రాజశేఖరన్ ప్రత్యేక ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు. శ్రీ ఎన్. పాదనమోహనరెడ్డి సభ అధ్యక్షులుగా ఉన్నా పద్మశ్రీ రేగింగి సభ ప్రారంభం చేశారు. శ్రీ భీమిడిపాటి రాధాకృష్ణ ప్రధాన అతిథిగా పద్మశ్రీ చాలపల్లి రామేశ్వరరావు గౌరవ అతిథులు పాల్గొన్నారు.

శ్రీ రంగనేని సత్యనారాయణరాజు వందన సమర్పణ చేశారు.

రాబడిపన్ను అధికారి తండ్రిపై దౌర్జన్యం: ఒక వ్యక్తి అరెస్టు

కాకినాడ, జూన్ 3: మే 26 వ తేదీ తెల్లవారగట్ల కాకినాడ రాబడి పన్ను శాఖ అధికారి శ్రీ సి. హెచ్. హనుమంతరావు తండ్రి శ్రీ వెంకట శ్రీరాములును కుడి అరచేతిపై కత్తితో పొడిచారన్న ఆరోపణపై గత రాత్రి అట్టకర్రల కనకారావు (20 సం.) అనే వానిని అరెస్టు చేశారు. శ్రీ హనుమంతరావుపై దురుసుతనంగా వ్యవహరించడానికి కనకారావును ప్రోత్సహించారన్న ఆరోపణపై స్వర్గీయ పుల్లవరపు సత్యం కుమారుడు ఆనంద్‌ను, మనుమడు కాశీ విశ్వనాధంను అరెస్టు చేసినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. నాగభూషణరావు తెలిపారు. పుల్లవరపు సత్యానికి వ్యక్తిగతంగాను, అవిభక్త హిందూ కుటుంబం క్రింద సుమారు రు.-10 లక్షల వరకు పెనాల్టీలను రాబడి పన్ను విధించడం జరిగింది. ఇందు రు. 6.5 లక్షల వరకు సంపద పన్ను సక్రమంగా చూపనందుకు, నోటీసులు అందజేసిన అనంతరం రాబడి పన్ను రిజిష్టరును సమయంలో దాఖలు చేయనందుకుగాను రు. 3.5 లక్షలు పెనాల్టీగా శ్రీ హనుమంతరావు విధించారు.

పర్మిట్‌కు మించి దుక్కఇనుం రవాణా: లారీ స్వాధీనం

కాకినాడ, జూన్ 3: పది టన్నుల పర్మిట్‌తో 13 టన్నుల దుక్క ఇనుమును హిందూస్థాన్ స్టీల్ యార్డ్ నుంచి తీసుకుపోతున్న ఒక లారీని సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. నాగభూషణరావు, 1, 4 స్టేషన్‌ల సబ్ ఇన్‌స్పెక్టర్ల తోడ్పాటుతో పట్టుకున్నారు. ఈ లారీని తీసుకుపోతున్న విజయవాడ వాసి వ్యుని అరెస్టు చేసి, జైలుకు పంపారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డు

డిగువ సీలేరు జలవిద్యుత్ పథకము

టెండరు నోటీసు

ఈ క్రింద తెలియపరచిన అయిటములు సరఫరా చేయుటకు, వానికెదురుగా తెలిపిన తేదీలలో సా. 4 గంటలలోగా చెరునట్టు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదే రోజు సా.4.30గంటలకు హాజరైన టెండరర్లు లేక వారి అనుమతిపొంది హాజరైనటువంటి వారి తరపు వ్యక్తుల సమక్షములో తెరువబడును.

క్ర. నెం.	స్పెసిఫికేషన్ నెంబరు	సామగ్రి వివరములు	సుమారు విలువ	ధరావతు టెండరు విలువలో 2½%	సేల్స్ టాక్స్‌లో చేర్చబడు టెండరు పెడ్యూలు ఖరీదు	టెండర్లు స్వీకరించు చివరి తేదీ
1.	T4/LSP/5/74	ఆఫీసు ఉపయోగమునకు స్టేషనరి సామగ్రి సరఫరా చేయుట.	రూ. 15000	రూ. 375	రూ.పై. 5—15	9—7—74
2.	T4/LSP/6/74	ఎల్. టి. లైను మెటీరియల్స్ సహా, ఎలెక్ట్రికల్ మెటీరియల్స్ సరఫరా చేయుట.	1 లక్ష	2500	5—15	9—7—74
3.	T4/LSP/7/74	జి. ఐ. మరియు జి. ఎం. స్పెషల్స్ సరఫరా చేయుట.	1 లక్ష	2500	5—15	10—7—74
4.	T4/LSP/8/74	హార్డ్‌వేర్ సామగ్రి మరియు పెయింట్స్ సరఫరా చేయుట.	1 లక్ష	2500	5—15	10—7—74
5.	T4/LSP/9/74	వెల్డింగ్ పరికరములు ఇతర సామగ్రి సరఫరా చేయుట.	60000	1500	5—15	11—7—74
6.	T4/LSP/10/74	వివిధ సైజులలో ఎయిర్ అండ్ వాటర్ హోసులు మరియు పరికరములు సరఫరా చేయుట.	1 లక్ష	2500	5—15	11—7—74
7.	T4/LSP/11/74	6 వోల్టులు, 12 వోల్టులు గల బ్యాటరీలు సరఫరా చేయుట.	60000	1500	5—15	11—7—74

ప్రతి అయిటమునకు వేర్వేరు టెండరు షెడ్యూళ్లను, పై తెలిపిన టెండరు షెడ్యూళ్ల ఖరీదును చెల్లించి స్వయంగా లేక తమ గుర్తింపబడిన ఏజెంటు ద్వారా లేక పోస్టు ద్వారా అన్ని పని రోజులలోనూ ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసు నుండి పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదును ప్రాజెక్టు అకౌంట్స్ ఆఫీసర్/ఎల్ ఎస్ హెచ్ ఇ ఎస్, మౌలుగూడెం— 531112 వారి పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, భద్రాచలం బ్రాంచిమీద డిమాండు డ్రాఫ్టుద్వారా చెల్లించవలెను. టెండరు షెడ్యూళ్ల కొరకు దాఖలు చేసే దరఖాస్తులకు పై డిమాండు డ్రాఫ్టును జతపరచవలెను. టెండరు షెడ్యూళ్ల కొరకు దరఖాస్తులు 17—6—1974 తేదీ లోగా ఈ ఆఫీసులో స్వీకరించెదరు. టెండరు షెడ్యూళ్ల ఖరీదును మనిఆర్డర్లు, చెక్కులు, పోస్టలుఆర్డర్లు లేక మరి ఏ రూపంలోనూ అంగీకరించబడదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, భద్రాచలం బ్రాంచిమీద తప్ప మరియే బ్యాంకుపైనను డ్రాచేసిన డిమాండుడ్రాఫ్టులు ఆమోదించరు. ధరావతు సొమ్ము జతపరచని టెండర్లు నిరాకరించబడవచ్చును.

పోస్టు ద్వారా టెండరు షెడ్యూలు కొనదలచినవారు టెండరు షెడ్యూలు ఖరీదుతోబాటు అదనంగా రు. 5.00లను డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను. పోస్టులో టెండరు షెడ్యూళ్లు పంపినప్పుడు దరఖాస్తుదారునికి చేరకపోయినను లేక సకాలములో అందకపోయినను ఈ డిపార్టుమెంటుకు ఎంతమాత్రము బాధ్యతలేదు.

టెండరు షెడ్యూలు ఖరీదు చెల్లించిన దరిమిలా ఎట్టి పరిస్థితిలోను వాపసు యివ్వబడదు. టెండరు షెడ్యూళ్లు 22—6—74 నుంచి 4—7—74 తేదివరకు మాత్రమే విక్రయించబడును.

ఈ ప్రదేశము మారుమూల అయినందున టెండరర్లు టెండరు షెడ్యూళ్లను తగినంత ముందుగానే కొనుగోలు చేసి, గడువు తేదికి కనీసము 10 రోజులు ముందుగానే పోస్టు చేయవలసినదిగా కోరబడుచున్నారు.

సూపరింటెండింగ్ ఇంజినీర్,
సివిల్ సర్వీసెస్ సర్కిల్, ఎల్. ఎస్. హెచ్. ఇ. ఎస్.,
సీలేరు ప్రాజెక్టు పోస్టు—531105
విశాఖపట్టం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

అది ఎకానోకిట్ సమయం!

మీ బండి 25,000 కి. మీ.లు నడబిచున్నప్పుడు మీరు బెల్టును, మీ కార్బ్యురెట్టర్ యొక్క ముఖ్యమైన అనేక ఇతర భాగాలను సరిచూసుకోవాలి. 25,000 కి. మీ.ల పైబడినప్పుడు మీ కార్బ్యురెట్టర్‌లోని భాగాలు మామూలు అరుగుతరుగులకు గురి కాగలవు. అట్టి సమయంలో చాలా భాగాలను తిరిగి చెయ్యవలసి యుంటుంది ... లేకపోతే మీ ఇంధన బిల్లులు పెరిగిపోతాయి, మందగమనం దోష పూయిష్టంగా ఉంటుంది, మీ బండి ఇంజను అసమర్థంగా ఉంటుంది.

సోలెక్స్ ఎకానోకిట్ యొక్క అగత్యం ఇక్కడే కలుగుతుంది.

తిరిగి చెయ్యబడవలసిన ముఖ్యమైన భాగాలన్నిటినీ ఇది కలిగియుంటుంది ... ఇవన్నీ నిర్కల్పిమైన నాణ్యతా ప్రమాణాలతో నిర్దుష్టంగా తయారుచెయ్యబడినవి.

సోలెక్స్ స్పేర్లు — ఇప్పుడు ఆకర్షణీయమైన కొత్త ప్యాకింగ్‌లో

SOLEX

కార్బ్యురెట్టర్స్ లిమిటెడ్
29 మౌంట్ రోడ్డు, మద్రాసు 600 002

కార్బ్యురేషన్‌లో సాటిలేని మేటి సోలెక్స్

FDS C 2024 TEL

డిస్ట్రిబ్యూటర్లు:

మద్రాసు ఆటో సర్వీస్,

శాంతి థియేటర్ ప్రక్కన, నారాయణగూడ, హైదరాబాద్—29 మరియు ప్రకాశం రోడ్, విజయవాడ 2

దేశానికి నివేదిక

1973/74 సంవత్సరములో ఎల్ఐసి వ్యాపారములో అభివృద్ధి పొందింది.

ఎల్ ఐసి తన క్రొత్త పాలసీదారులను ఆహ్వానిస్తోంది. అలసట లేకుండా ఇంకా ఎక్కువ మంది ప్రజలకు లైఫ్ ఇన్సూరెన్స్ రక్షణ కల్పించటానికి కృషిచేసిన తన ఏజంట్లు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఇంకా ఇతర అధికారులను అభినందిస్తోంది. క్రిందటి సంవత్సరములో గ్రూప్ ఇన్సూరెన్స్ పద్ధతి యొక్క లాభాలను తమ ఉద్యోగస్థులకు వర్తింపచేసిన అన్ని ప్రభుత్వ సంస్థలను, ఇంకా ఇతర సంస్థలను కూడా అభినందిస్తోంది.

ఈ క్రింద, నిజానిజాలు, ఇంకా చెప్పాలంటే లెక్కలు సూక్ష్మముగా ఇవ్వబడినవి.

	1972/73	1973/74
ఒక్కొక్కని పిన్యూరెన్స్	1737.19	1925.06
గ్రూప్ ఇన్సూరెన్స్	336.27	666.23
మొత్తము	2073.46	2591.29

mcm/lic/33/TL

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా